# నిజం చెప్తుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 13-11-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:283 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## నేను క్షేమంగానే ఉన్నాను

బాలీవుడ్ నటుడు గోవిందా (61) తాను క్షేమంగానే ఉన్నానని తెలిపారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను బాగానే ఉన్నట్లు వెల్లడించారు. వర్కౌట్లు చేయడం వల్ల తాను అలసిపోయానని తెలిపారు. వర్కౌట్ల కంటే యోగా, ప్రాణాయామం ఆరోగ్యానికి చాలా మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.



## ఉగ్రవాదం మన స్థైర్యాన్ని
# దెబ్బతీయలేదు

- ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయొచ్చేమో కానీ... మన ఆత్మలను కదిలించలేదు
- ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు
- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి

న్యూఢిల్లీ,నవంబర్12,(నిజం చెప్తుతాం)
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.

## వాయిదా పడిన తెలంగాణ
# కేబినెట్ సమావేశం

- తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా.. జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ
- బుధవారం జరగాల్సిన భేటీ ఈ నెల 15వ తేదీకి మార్పు
- రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరగనున్న సమావేశం



హైదరాబాద్,నవంబర్12,(నిజం చెప్తుతాం)
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈరోజు జరగాల్సి ఉన్న ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు. వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం వెలువడిన మరుసటి రోజే మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే భేటీ తేదీని మార్చినట్లు సమాచారం.



హైదరాబాద్‌లో కొనసాగుతున్న
# తనిఖీలు

- మూడు కమిషనరేట్ల పరిధిలో కొనసాగుతున్న హైఅలర్ట్
- డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ బృందాలతో తనిఖీలు
- ఎక్కడ ఉగ్రకుట్రలు భగ్నమైనా హైదరాబాద్‌లో వెలుగుచూస్తున్న మూలాలు

న్యూఢిల్లీ,నవంబర్12,(నిజం చెప్తుతాం)
దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో రెండు రోజుల క్రితం కారు బాంబు పేలుడు సంభవించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. నగరంలోని మూడు కమిషనరేట్ల (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ) పరిధిలో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నాయి.

## నిబంధనలు ఉల్లంగీస్తున్న వాహనాలపై
# పెనాల్టీ విధించాలి

- ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాలని సూచన
- మహిళా ఆటోలకు అనుమతులు ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నట్లు వెల్లడి
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,నవంబర్12,(నిజం చెప్తుతాం)



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వాహనాలపై భారీగా పెనాల్టీ విధించాలని స్పష్టం చేశారు. ఓవర్ లోడింగ్ వాహనాలు సీజ్ అయ్యేలా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం ఆయన రవాణా శాఖపై సమీక్ష నిర్వహించారు.

## డీజీపీకి కేటీఆర్
# క్షమాపణ చెప్పాలి

- పోలీసు అధికారుల సంఘం డిమాండ్
- డీజీపీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్న పోలీసు అధికారుల సంఘం
- పోలీసు శాఖ నిష్పక్షపాతంగా పని చేస్తోందని వెల్లడి




హైదరాబాద్,నవంబర్12,(నిజం చెప్తుతాం)
తెలంగాణ రాష్ట్ర డీజీపీని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం ఖండించింది. డీజీపీ శివధర్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరికాదని సంఘం పేర్కొంది. గతంలో ఎన్నడూ లేనంత అప్రమత్తతతో పోలీసు వ్యవస్థ పనిచేస్తోందని తెలిపింది.



గుంటూరులో
# ఉద్రిక్తత

- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ ఆందోళనలు
- అంబటి, పట్టాభిపురం సీఐ మధ్య తీవ్ర వాగ్వాదం

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా గుంటూరులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో తలపెట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఆయనకు, స్థానిక సీఐకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి.

## యువత.. సరికొత్త ఆలోచనలతో
# ముందుకు రావాలి

- ఉన్నతస్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలి
- చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చాం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్,నవంబర్12,(నిజం చెప్తుతాం)
యువత.. సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రసంగించారు. సాహసాలు చేసినప్పుడే విజయం దక్కుతోందని సూచించారు. ఉన్నతస్థానానికి చేరుకోవాలనే లక్ష్యం పెట్టుకుని ఆ దిశగా కష్టపడాలని శ్రీధర్ బాబు వెల్లడించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కొత్త విధానం తెచ్చామని పేర్కొన్నారు. అంకుర పరిశ్రమలు రూ. వంద కోట్ల టర్నోవర్ కు చేరుకోవాలన్నారు. స్టార్టప్ లకు సాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సూచించారు. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోందని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో ముందుకొచ్చే వారికే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఇతర దేశాల్లోని అవకాశాలు కోసం చూడొద్దని మంత్రి కోరారు. ఇతర దేశాలు మనపై ఆధారపడే స్థితికి మనం ఎదగాలని ఆయన సూచించారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా
# చర్యలు తీసుకోవద్దు

- పిటిషన్ దాఖలు చేసిన మాజీ సీఎస్ జోషి, స్మితా సబర్వాల్, కేసీఆర్, హరీశ్ రావు
- ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు
- ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు 3 వారాల సమయం
- కాళేశ్వరం కమిషన్‌పై విచారణ... జనవరికి వాయిదా




హైదరాబాద్,నవంబర్12,(నిజం చెప్తుతాం)
కాళేశ్వరం కమిషన్ విచారణను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకోవద్దని కోరుతూ మాజీ సీఎస్ ఎస్కే జోషి, ఐఏఎస్ స్మిత సబర్వాల్‌తో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్, న్యాయమూర్తి జీఎం మోయినుద్దీన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. అదేవిధంగా ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు నలుగురు పిటిషనర్లకు మరో మూడు వారాల సమయం ఇచ్చింది.



దువ్వాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు
# 20న రద్దు

- ట్రాక్ మరమ్మతుల కోసం రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే
- నాలుగు ఎక్స్ ప్రెస్ రైళ్లను క్యాన్సిల్ చేసినట్లు వివరణ
- పయాణికులు గమనించాలని ప్రకటన జారీ

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ%-% దువ్వాడ సెక్షన్ మీదుగా వెళ్లే పలు రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నెల 20న నాలుగు ఎక్స్ ప్రెస్ రైళ్లను క్యాన్సిల్ చేసినట్లు తెలిపింది. విజయవాడ - దువ్వాడ సెక్షన్‌లో రైల్వే ట్రాక్ మరమ్మతు పనులు జరుగుతున్నాయని వివరించింది.

# పేద కుటుంబాలకు బాసటగా వివాహానికి బియ్యం అందజేత

**- పానుగోతు బాలు నాయక్,జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్12,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకంబావి తండా వాస్తవ్యులు రమవత్ అనిత,వెంకటేష్ దంపతుల కుమార్తె వివాహానికి పెళ్లి కానుక గా1 క్వింటాల్,(100,కిలోల) బియ్యం, అదేవిధంగా కరంటోతు రాజీ,రాజు దంపతుల కుమార్తె వివాహానికి (100 కిలోల) బియ్యం అందజేశారు పానుగోత్ బాలు నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ,ఎస్టి విజిలెన్స్ కమిటీ డైరెక్టర్.ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరంటోత్




రమేష్ నాయక్,గ్రామశాఖ అధ్యక్షులు పానుగోత్ క్రిష్ణ,వడ్య శంకర్,రమావత్ లాల్సింగ్,దేవుజ,రమావత్ రమేష్,కరంటోత్ రఘు,లబ్ధిదారులు,గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం

చౌటుప్పల్,నవంబర్12 (నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల ప్రకారం చౌటుప్పల్ వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య నలుగురి లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను మున్సిపల్ పరిధిలోని లక్కారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వారికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ తాహాసిల్దార్ మీరాబాయి,ఏఎంసి వైస్ చైర్మన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం చైర్మన్ బొబ్బిళ్ళ



మురళి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు,వార్డు అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



చౌటుప్పల్,నవంబర్12(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పరిధి విజయవాడ–హైదరాబాద్ జాతీయ రహదారి65 ప్రక్కన గల శ్రీశ్రీశ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవాలయంలో బుధవారం శ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్టు కొయ్యలగూడెం



అయ్యప్ప భక్తులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.వారితో పాటు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్,మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,పెద్దగోని రమేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మాలదారులకు నిత్య అన్నప్రసాద వితరణ

చౌటుప్పల్,నవంబర్12 (నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ మూడో రోజు. 12. 11. 2025. రోజు నిర్వహించారు.శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం అయ్యప్ప సన్నిధానంలో అయ్యప్ప స్వామి మలాదారులకు ఊడుగు లక్ష్మీ–సతీష్ గౌడ్ దంపతులు,వారి కుమారులు శ్రీకాంత్ గౌడ్,తరుణ్ గౌడ్ లు బుధవారం నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిత్య అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ.. అయ్యప్ప మాలదారులకు ప్రసాద వితరణ నిర్వహించడం తమ పూర్వ జన్మ సుకృతమని,తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.దాతల కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఏళ్ల వేళల ఉండాలని,అయురాఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు అయ్యప్ప స్వామి ప్రసాదించాలని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు,శివదీక్ష మాలదారులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అన్నప్రసాద వితరణ నిర్వాహకులు తొర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,చెవగోని మహేష్ గౌడ్,వరగంటి వెంకటేష్ గౌడ్,స్వాములు మార్గం శేఖర్ యాదవ్,ఆందొజు సన్నిధ్ చారి, పోల్దాస్ రాజు,చెరుకు రాము



గౌడ్,దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్ గౌడ్,బందారపు శివగౌడ్,చెరుకు చైతన్య,తొర్పునూరి సాయి,తొర్పునూరి సాయిలుగౌడ్,తొర్పునూరు శివ,చెరుకు చందు,ఆలయ ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో చిరస్మరణీయం

**- అందెశ్రీ పాడె మోసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**

**- ప్రముఖ పాత్రికేయులు సింగం కృష్ణ**

సంస్థాన్ నారాయణపురం,నవంబర్12,(నిజం చెపుతాం):అందే శ్రీ పాడె మోసి నాలుగు కోట్ల ప్రజల హృదయాలలో నిలిచిపోయిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.అందెశ్రీ ,ప్రజా గాయకుడు గద్దర్,మరణించడానికి గత పాలకులే కారణం తెలంగాణ రాష్ట్రం కోసం సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన



కళాకారులు,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తమ ఆటా పాటలతో తెలంగాణ సమాజాన్ని మేలుకొల్పిన ఈ కళాకారులను గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు.నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాకారులకు,క్రీడాకారులకు అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేయడానికి పూనుకున్నారు.అందెశ్రీ కి ప్రభుత్వం తగు సహాయం చేసిన కూడా తెలంగాణ రాష్ట్ర ఫలితం అనుభవించకుండా భౌతికంగా దూరమైన తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మకు దగ్గరగా,గద్దర్ అందెశ్రీ ఉన్నారు జోహార్ అందెశ్రీ, జోహార్ గద్దర్.

# ఎస్టి బాయ్స్ హాస్టల్‌ను పర్యవేక్షణ చేసిన కమిషనర్

జడ్చర్ల నవంబర్ 12, (నిజం చెపుతాం) బుధవారం పట్టణంలో గల కేజీబీవీ స్కూల్ మరియు ఎస్టి బాయ్స్ హాస్టల్ ను శ్రీ జి లక్ష్మారెడ్డి మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాడు పరిసరాల పరిశుభ్రత మరియు ఆహారం నాణ్యత ను పరిశీలించడం జరిగినది విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి మరియు విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి శానిటేషన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అని సిబ్బందికి తెలియచేయడం జరిగినది



# అన్నా మెమోరియల్ ఇన్నోటీవ్ హైస్కూల్ లో గ్రీన్ డే

**- పచ్చదనం-పరిశుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**హై స్కూల్ చైర్మన్ చిన్నప రెడ్డి**

చౌటుప్పల్,నవంబర్12(నిజం చెపుతాం):చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అన్నా మెమోరియల్ ఇన్నోటివ్ హైస్కూల్ లో బుధవారం పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రీన్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నా మెమోరియల్ హై స్కూల్ చైర్మన్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రీన్ డే సందర్భంగా




పలు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ సునీత,రాణి, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన సదస్సు

మునుగోడు నవంబర్ 12 (నిజం న్యూస్): కొరటికల్ రైతు వేదిక నందు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కొరటికల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేష్ ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు.దీనికీ ప్రభుత్వం తరుపున సబ్సిడీ వస్తుంది. డ్రిప్ పరికరాలు ఎస్సీ, ఎస్టీ రైతులకు 100%, బిసి రైతులకు 90%, మరియు ఓసి రైతులకు 80% రాయితీ వస్తుంది,రైతులు ఆయిల్ ఫామ్ పంట వేసిన తర్వాత అంతర పంటల సాగు మరియు ఎరువుల నిమిత్తం ఎకరాకు 4,200/– రూపాయలను 4 సంవత్సరాల పాటు ఇస్తుంది. కాబట్టి ఆసక్తి ఉన్న రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ పంటను వేయాలని తెలిపారు. అనంతరం పతాంజలి ప్లాంటేషన్ ఆఫీసర్ భాను ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు ఒక్కసారి నాటితే పంట దిగుబడి 4 వ సంవత్సరం నుండి మొదలై 35 సంవత్సరాల పాటు ప్రతి నెల ఆదాయం వచ్చే ఏకైక పంట ఆయిల్ పామ్ అని అన్నారు.200 రూపాయలు విలువ గల మొక్కలను కేవలం 20/– లకే ఒక్కో ఆయిల్ పామ్ మొక్కను




రైతులకు ప్రభుత్వం ఇస్తుంది,మరియు మార్కెట్ సమస్య కూడా లేదు ప్రభుత్వ ఆధ్వర్యంలో బై బ్యాక్ అగ్రిమెంట్ కూడా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొరటికల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి టి. వెంకటేష్, పతాంజలి ప్లాంటేషన్ ఆఫీసర్ భానుప్రసాద్, %ూూజూ% డైరెక్టర్ కుతాటి లక్ష్మయ్య, మానిటరింగ్ అధికారి %ు%. రేణుక, %జజూూ%.సుఖేందర్, పతాంజలి ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు...

# సర్వం కోల్పోయిన ఓ కుటుంబానికి డిసిసిబి చైర్మన్ ఆర్థిక సాయం

మునుగోడు నవంబర్ 12 (నిజం న్యూస్): మునుగోడు మండల పరిధిలోని జమస్థాన్ పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధమై సర్వం కోల్పోయి రోడ్డునపడ్డ చెక్క లింగరాజు, లక్ష్మి దంపతుల కుటుంబానికి ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించారు. బుధవారం అట్టి రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు బాధిత కుటుంబానికి అందజేశారు. ఇంట్లో సామాగ్రి అగ్నికి ఆవుతయి కట్టుబట్టలతో రోడ్డున పడ్డ బాధిత కుటుంబానికి డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి కి ఆర్థిక సాయం అందజేయడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ఆర్థిక సాయం చేసి ఆదుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి కి గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పంతంగి పద్మ స్వామి, ముంత యాదగిరి, సీనియర్



జర్నలిస్ట్ జాజుల స్వామి గౌడ్, నాయకులు అందుగుల భాస్కర్, జాజుల శంకర్, అందుగుల శ్రీను, పగిళ్ల సైదులు, ముంత హేమంత్, జినుకుంట్ల ముత్యాలు, అందుగుల నరసింహ, పంతంగి వెంకన్న, జాజుల రవి, ముంత మీరన్ కుమార్, అందుగుల పరమేష్, జాజుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా ప్రారంభమైన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు






**- యువతి, యువకులు విద్యతోపాటు క్రీడా, సామాజిక అంశాల్లో భాగస్వాములు కావాలి,**

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,**

మహబూబాబాద్, నవంబర్,12, టౌన్ రిపోర్టర్ (నిజ%శీ% న్యూస్) బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు –25 ఘనంగా ప్రారంభమయ్యా,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ యువజన ఉత్సవాలు పురస్కరించుకొని దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని యువతీ యువకులు వివిధ సామాజిక అంశాలు, విద్య, క్రీడా, సాంస్కృతిక, వ్యాసరచన, కవిత్వం, ఎగ్జిబిషన్స్, పెయింటింగ్స్, కథా రచనలు, జానపద నృత్యం, తదితర అంశాలలో జిల్లా స్థాయి నుండి వచ్చిన యువతీ, యువకులు తమ ప్రతిభ ను కనబరచడానికి ఒక మంచి వేదికగా ఉంటుందన్నారు,యువతి,యువకులు విద్యతోపాటు, క్రీడలు సామాజిక అంశాలలో ముఖ్యపాత్ర వహించాలని సూచించారు, తద్వారా మానసిక శారీరకంగా దృఢంగా ఉండి ఎలాంటి పరిస్థితులైన ఎదురుకోవడానికి దోహదపడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు,ఈ జిల్లాస్థాయి కార్యక్రమాలలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి జనవరి 12 నుండి న్యూఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి ఉత్సవాలకు పంపడం జరుగుతుందనిన్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధకారి దక్షిణామూర్తి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా క్రీడల అధికారిని జ్యోతి, సైన్స్ అధికారి అప్పారావు, యువజన ఉత్సవాలకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడారు,వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలను వారు తిలకించారు ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్, అప్పారావు, శ్యామలాదేవి, కీర్తన రెడ్డి, సురేష్, శ్రీరాములు, శ్రీలత, సునీత, ఎండి నయీమ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానలో రోగి గాయాలకు చికిత్స అందించిన ఎం.ఎల్.హెచ్.పీ తెరిస్సా

కొత్తగూడ మండల రిపోర్టర్ నవంబర్ 12(నిజం న్యూస్) స్థానిక వెలుబెల్లి పల్లె దవాఖానలో రోగి గాయాలకు చికిత్స అందిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించిన మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (%మీూవూ%) తెరిస్సా ప్రజల మన్ననలు పొందుతున్నారు. దవాఖానకు గాయాలతో వచ్చిన రోగికి ప్రాథమిక చికిత్సను అందించి, అవసరమైన మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ (ఆక్సిలరీ నర్సింగ్ మిడ్‌వైఫ్) సిబ్బంది కూడా పాల్గొన్నారు. వారు రోగికి తగిన సలహాలు ఇవ్వడంతో పాటు, గాయాల పరిశుభ్రత, మందుల వినియోగం, మరియు ఫాలోఅప్ పట్ల రోగిని అవగాహన కల్పించారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సమయానికి, నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడం ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యం. ఈ క్రమంలో పల్లె దవాఖానలు ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రాథమిక వైద్య సేవలను అందిస్తూ ఆరోగ్య భద్రతను బలోపేతం



చేస్తున్నాయి.పల్లె దవాఖానలో ఎం.ఎల్.హెచ్.పీ తెరిస్సా, ఏఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామ ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

# ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు, కేజీబీవీలను ఆకస్మికంగా తనిఖీ





**- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్,నవంబర్,12,టౌన్ రిపోర్టర్ (నిజం న్యూస్)బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, నెల్లికుదురు మండల కేంద్రం, రామన్నగూడెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో (255) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సెంటర్స్ లో అన్ని వసతులు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల రైతులకు ఎలాంటి పంట నష్టం జరగకుండా ముందస్తు సమాచారం అందిస్తూ రైతులను అప్రమత్తం చేయాలన్నారు, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వెంట వెంటనే తరలించాలని, రైతుల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసి డబ్బులు త్వరగా రావడం కోసం నివేదికలు పంపాలన్నారు, కేంద్రాలలో గన్ని సంచులు, తార్పాలిన్లు, మ్యాచ్చుర్ మిషన్, ప్యాడీ క్లీనర్స్, వేయింగ్ మిషన్స్, అందుబాటులో ఉంచుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ధాన్యం తరలింపు విషయంలో పూర్తి అవగాహన కల్పించాలని ఎఫ్ క్యూ నాన్స్ ప్రకారం ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలనీ తద్వారా రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చి లబ్ధి పొందుతారని సూచించారు,ధాన్యం రవాణా విషయంలో వాహనాలను నిత్యం సిద్ధంగా ఉంచుకోవాలని, హమలీలు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు,వ్యవసాయ, సహకార, గిరిజన కార్పొరేషన్, డిఆర్డిఏ, ఐకెపి పౌరసరఫరాలు, తహసీల్దారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ జిల్లా లక్ష్యం విజయవంతంగా నిర్వహించి, కొనుగోలను పూర్తిచేయాలని సూచించారు,అలాగే ప్యాడి,పత్తి, సోయా, తదితర పంటల కొనుగోళ్ల విషయంలో ఇప్పటికే క్షేత్రస్థాయిలో సమావేశాలు నిర్వహించి సిబ్బందికి శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగిందని, పూర్తి స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉంటూ కొనుగోలను నిర్వహించాలని ఆదేశించారు కేజీబీవీ నీ ఆకస్మికంగా తనిఖీ చేసి స్టోర్ గది, టాయిలెట్స్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, పరిసరాలను పరిశీలించారు, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ సానిటేషన్ లపై అవగాహన కల్పించి సిబ్బంది షెడ్యూల్ ప్రకారం పై కార్యక్రమాలు నిర్వహించాలని, నూతన విద్యా విధానం డిజిటల్ తరగతులు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా విద్యార్థులకు అవసరమైన విద్య బోధనలు ప్రత్యేక తరగతులు నిర్వహించాలనీ సూచించారు,ఆయన వెంట స్థానిక తహసిల్దార్ నరేష్ ,సంబంధిత సిబ్బంది

# వ్యవసాయ మార్కెట్ ను పరిశీలించిన బిజెపి కిసాన్ మోర్చా నాయకులు

జడ్చర్ల నవంబర్ 12, (నిజం చెపుతాం) బుధవారం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు యంబి బాలకృష్ణ రైతుల కోర్కెమేరకు అకస్మాత్తుగా బాదేపల్లి వ్యవ సాయ మార్కెట్లోమొత్తం తిరిగి చూడటం జరిగింది. 1రైతులకు తాగునీటి సౌకర్యంలేదు, బోజ న అల్పాహార వసతి అసలే లేదు. 2 రాత్రులు లైట్లు అసలే వెల్గటంలేదు,3 ఖరీదుదారులు ధాన్యం కొనుగోలు చేసిమూడు నాలుగు రోజులైనా మార్కెటు షెడ్డు లోనే ఉంచుతున్నారు, నిన్న మొన్నటి దాకా అకాల వర్షాల వల్లా రైతులు చాలా మంది ఇబ్బంది పడ్డారు నష్ట పోయినారు. అందు వల్ల వ్యాపారస్తులు సరుకు కొన్న వెంటనే మార్కెట్ నుండి తరలించాలి,వ్యాపారస్తులు పాత పద్ధతినే వ్యవహ రిస్తు న్నారు తాత్కాలిక సెక్రటరీ అశ్వాక్ అహ్మద్ కు సరిగా సహక రించ టం లేదు, 4మార్కెట్ ఆవర ణలో ఎక్కడ చూసినా చెత్త కూరు కొని కుప్పలు కుప్పలు గా కనిపి స్తుంది,5, రెండు పెద్ద గేట్లు సరిచేయాలి 6, ట్రాన్స్ ఫారం లోపల వున్నందున పెద్ద లైన్ వైర్లు తగిలి చేగుంట గ్రామఒక



రైతు గతములో మరణించి నాడు, ట్రాన్స్ ఫారం మధ్య నుంచి తీసి ఏదో ఒక వైపు మార్చాలి, రైతు లేని రాజ్యం లేదు బువ్వ తినని మనిషి లేడు. అందుకే పాల కులు అధికారులు రైతులకు సహ కరించి పైన తెల్పిన విశయా లపై ఎమ్మెల్యే , బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ పాలక వర్గం తక్షణమే స్పందించి బాగేపల్లి వ్యవసాయమార్కె ట్ను సందర్శించి తగుచర్యలు తీసుకోవాలని పత్రికా ముఖం గా కోరుచున్నాము.

# ధర్మపోరాట దీక్షని విజయవంతం చేయండి

**- బీసీజేఏసీ చైర్మన్ చీర బిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణు**

గూడూరు ప్రతినిధి నవంబర్ 12 నిజం చెబుతాం గూడూరు మండల కేంద్రంలో రాష్ట్ర బీసీనాయకులు పెదకాసు కుమారస్వామి ఆధ్వర్యంలో బీసీ ధర్మదీక్ష పోరాట కార్యక్రమం ఏర్పాట్ల గూర్చి నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ బీసీలకువిద్య,ఉద్యోగ,స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణచేసి తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలనే ప్రధానడిమాండ్ తో గూడూరు మండల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష రేపు స్థానిక అంబేద్కర్ ప్రాంగణంలో నిర్వహించతలపెట్టినందున పెద్ద ఎత్తున బీసీ బాంధవులు,బీసీ నాయకులు, కులసంఘాలనాయకులు,వివిధరాజకీయపార్టీలో ఉన్న బీసీ నాయకులు,విద్యార్థి, ఉద్యోగసంఘాల నాయకులు,సబ్బండ



బీసీ ప్రజానీకమంతా ఈ ఒక్కరోజు జరిగే బీసీల ధర్మాదీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీసీ ముఖ్యనాయకులు ముక్తవరపు సత్యనారాయణ, గుర్రపు యాకాంబ్రం, నూకల ఉపేందర్, వల్లెపు శ్రీనివాస్,జిల్లా యకయ్య,మాదాసు రమేష్, పోతరాజు రవి తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ 100 సంవత్సరాల పండుగను కుటుంబ సమేతంగా బహిరంగ సభలో పాల్గొనాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి**

తొర్రూరు నవంబర్ 12(నిజం చెప్పుతాం)నేడు తొర్రూర్ కేంద్రం లోని లయన్స్ భవన్ లో సిపిఐ మండల విస్తృత స్థాయి సమావేశానికి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పోరాడడానికి వామపక్ష పార్టీలు ఏకమై పోరాటం సాగించాలన్నారు అడవుల్లో మావోయిస్టులు సాయుధ పోరాట పందాలు సాయుధ పోరాట పందాను వీడి కొత్త పందాలు వామపక్షాలతో కలిసి పనిచేయాలన్నారు దేశంలో ఓట్ల చోరీ చేసి మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చింది కానీ ఓట్ల చోరీ కాకుండా ఎన్నికలు జరిగితే బిజెపి కేవలం 100 సీట్లు వచ్చే ఈ కలిసి పనిచేయాలన్నారు దేశంలో ఓట్ల చోరీ చేసి మూడోసారి బిజెపి అధికారంలోకి వచ్చింది కానీ ఓట్ల చోరీ కాకుండా ఎన్నికలు జరిగితే ఈసీ స్పందించకపోవడం దారుణం అన్నారు దేశం బానిసత్వంలో ఉన్నప్పుడు పీడిత, తాడిత, ప్రజలకు దివిటీగా వారి, జీవితాలను త్యాగం చేసి,ఎన్నో విరోచిత పోరాటాలు జరిపి వాటికి నాయకత్వం వహించి అమరులైన వీరుల త్యాగాలతో శతవసంతాలు పూర్తి చేసుకుంది ఐదు లక్షల మందితో ఖమ్మంలో జరిగే




ఖమ్మంలోసిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఐ మాజీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శులు గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, ముద్దరబోయిన వెంకన్న, బూరుగు యాదగిరి,కోటగిరి యకాంతం, గూడెల్లి ఎల్లయ్య, ఈశ్వరయ్య, బొల్లు శీను, బొల్లు వెంకన్న, మంగళపల్లి మల్లయ్య, చంద్రయ్య, వెంకటేశ్వర్లు,

# చలో సంగారెడ్డి సీఐటియు గోడపత్రికను ఆవిష్కరణ

గార్ల, నవంబర్ 13, నిజం న్యూస్:- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈనెల 18న సంగారెడ్డిలో జరుగు మెడికల్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభ, గోడపత్రికను, గార్ల హాస్పిటల్ ఆవరణ నందు, ఆవిష్కరణ చేశారు. మహబూబాద్ వైద్య విధాన పరిషత్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్, మరియు గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ గౌడ్ సిఐటియు జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్ గార్ల వీరి ఆధ్వర్యంలో కమ్యూనిటీ సెంటర్లో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింత రమేష్,డి సి హెచ్ ఎస్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రెగ్యులర్ కాంట్రాక్టర్ ఔట్సోర్సింగ్ శానిటేషన్ సిబ్బంది కోసం టీఎంహెచ్ యు సిఐటియు యూనియన్ ముందుండి పోరాటం చేయడం సంతోష తగ్గ విషయం అని తెలిపారు. మరియు డాక్టర్ శ్రీధర్ గౌడ్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా,మహబూబాబాద్ జిల్లాలో కూడా సిఐటియు యూనియన్ ప్రతి కార్యక్రమాల్లో ముందుండి



పోరాటాలు చేయాలని అభిప్రాయపడ్డారు. జిల్లా సిఐటియు నాయకులు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరియు జిల్లాలలో సిఐటియు యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజు, మన్సూర్, అశోక్, నరసయ్య, బావు సింగ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.


# గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటాలను జయప్రదం చేయండి

గూడూరు ప్రతినిధి నవంబర్ 12 నిజం చెబుతాం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాట కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగినది. దానిలో భాగంగా ఈరోజు గూడూరు మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల గూడూరు బాలుర లో నిరసన ప్రదర్శన నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు బలాస్టి. రమేష్ గారు మాట్లాడుతూ గత పాలకుల కాలంలో లాగానే గిరిజన సంక్షేమ విద్యా రంగం ఉద్యోగుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని గత 14 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ పోస్టులు 30 సంవత్సరాల నుండి 4వ తరగతి ఉద్యోగుల మరియు క్లర్క్ పోస్టులు మంజూరు చేయబడడం లేదని ప్రత్యక్ష నియామకాలు జరగడంలేదని రాష్ట్రంలోని అన్ని గిరిజన వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాల్సి ఉండగా చేయబడలేదని 2013- 14 సంవత్సరంలో ప్రారంభించిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు, 2014 -15లో ప్రారంభించిన నూతన ఆశ్రమ పాఠశాలలకు ఉపాధ్యాయ పోస్టులు నేటికీ మంజూరు చేయబడలేదని విద్యా శాఖలో పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి భాషా పండితుల మరియు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్,పీఈటీ పోస్టులను ఇంతవరకు స్కూల్ అసిస్టెంట్లుగా ఉన్నతీకరించకుండా వివక్షపూరితంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తున్నారని, ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లకు మినిమం టైమ్స్ కేలు వర్తింప చేస్తామని చెప్పిఉన్నప్పటికీ ఆ హామీ ఇంతవరకు నెరవేరలేదని, డైలీ అవుట్సోర్సింగ్ వర్కర్ల జీతాలను తగ్గిస్తున్నారని పలుమార్లు నిరసనలు, సమ్మె చేసినప్పటికీ సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా శ్రమదోపిడి చేయడమే కాకుండా మీరందరికి సకాలంలో జీతాలు చెల్లించడం లేదని వారన్నారు. ఉపాధ్యాయులను ఎప్పుడు పడితే అప్పుడు డిప్టేషన్ల పేరుతో రాష్ట్రస్థాయి నుంచి అంతరజిల్లా స్థాయి డిప్టేషన్లు చేస్తున్నారని అన్ని జిల్లాల్లో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకాడమిక్ విధానాలు అమలు చేయడం లేదని స్థానిక సెలవులు, ఐచ్ఛిక సెలవులు, ఉపాధ్యాయుల సెలవుల మంజూరి అధికారాలను ప్రధానోపాధ్యాయుల నుండి లాక్కుంటున్నారని చనిపోయిన ఉద్యోగి కుటుంబంలో కారుణ్య నియామకాలు కల్పించడంలో తీవ్రమైన కాలయాపన చేస్తున్నారని ఇలాంటి సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ అనేకమార్లు ఉన్నతాధికారులకు ప్రాతినిధ్యం చేసినప్పటికీ పట్టించుకోక పోవడం వలన మూడంచల పోరాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈరోజు, రేపు అన్ని ఆశ్రమ పాఠశాలల వద్ద నిరసనల ప్రదర్శనలు ఈనెల 24వ తేదీన జిల్లా కేంద్రాల్లోని ఐటీడీఏ లేదా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శన మరియు డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చిందని అందులో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా బాధ్యులు దుర్గయ్య, గూడూరు మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ, శ్రీనివాస్, నర్సింగారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు




# పట్టణంలో పలు లాడ్జిలపై ఆకస్మిక తనిఖీ



మహబూబాబాద్, నవంబర్,12, క్రైమ్ రిపోర్టర్( నిజం న్యూస్)

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు టౌన్ డీఎస్పీ తిరుపతిరావు సూచనల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలోని పలు లాడ్జీల్లో టౌన్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. వివిధ అవసరాల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చిలాడ్జిలలో బసచేసే వారి వివరాలను, లాడ్జిల్లోని రికార్డులను పట్టణ సీఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాడ్జీల్లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వకుండా జాగ్రత్తలు వహించాలని, లాడ్జిల్లో బసచేసే వారి వద్దనుండి సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, పూర్తి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని సీసీ కెమెరాల నిర్వహణ గురించి సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఈ తనిఖీల్లో టౌన్ ఎస్ ఐ లు సి హెచ్. అరుణ్ కుమార్, ఎండీ. అలీం హుస్సేన్, యూ. సూరయ్య లు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కుర్మేడు లో సబ్ స్టేషన్ కోసం డిఈ,ఏఈ భూమి పరిశీలన కుర్మేడు మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం

చింతపల్లి నవంబర్ 12 (నిజం చెపుతాం) కుర్మేడు గ్రామంలో రైతు వేదిక వద్ద ఉన్న భూమి సబ్ స్టేషన్ కోసం బుధవారం రోజు కరెంటు ఆఫీసర్ డి ఈ,ఏఈ మురళి కృష్ణ భూమి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుర్మేడు మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం,ఈ సందర్భంగా మాట్లాడుతూ కుర్మేడు లో ప్రభుత్వం నుంచి వచ్చే పనులు మరెన్నో అభివృద్ధి చేస్తామని ఆయన కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మేటి బజార్,గౌని జంగయ్య,గ్రామ పెద్దలు ఏకుల జంగయ్య,ముద్దం శేఖర్ మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పసునూరు ఊరగుంట కట్ట నుండి వెలుగుపల్లి కాశి తండ లింకు రోడ్డును వెంటనే పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలి



నాగారం నవంబర్ 12.నిజం చెపుతాం పసునూరు గ్రామ ఊరగుంట నుండి వెలుగుపల్లి కాశితండ లింకు రోడ్డు ను వెంటనే పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. పసునూరు నుండి వెలుగు పల్లి కాశీ తండ వరకు లింకు రోడ్డును స్థానికులతో కలిసి ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, పసునూరు ఊరగుంట కట్ట రోడ్డు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించినారని, నేటి వరకు అది పూర్తి కాకపోవడంతో స్థానికులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన చెందారు. కేవలం కంకర పరిచి దానిపై రోలర్ కూడా తొక్కించకుండా అలాగే వదిలివేయడం మూలాన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆయన ఆరోపించారు. బైకులు,ఆటోలు ప్రయాణించినప్పుడు కంకర మూలాన పంచర్లు అవుతున్నాయని ఆయన తెలియజేశారు. పశువులు ఈ రోడ్డు మీదుగా వెళ్ళినప్పుడు డెక్కలల్లో కంకర రాళ్లు ఇరుక్కొని తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని, ఆ పశువుల బాధలు వర్ణనాతీతం అన్నారు. ఈ రోడ్డు మీదుగా కాశీ తండా,వెలుగుపల్లి,అర్వపల్లి,సూర్యాపేటకు వెళ్లే ప్రయాణికులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. అలాగే ఊరగుంటకు అలుగు నిర్మాణం కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అందుకని ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ప్రజలను ఇబ్బందుల నుండి తొలగించే ఈ లింకు రోడ్డును వెంటనే నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేసినారు. రోడ్డు నిర్మాణం చేపట్టని పక్షంలో స్థానికులతో కలిసి రోడ్డు నిర్మాణం పూర్తయ్యేంత వరకు ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, టియుసిఐ జిల్లా కమిటీ సభ్యులు మామిడి సుధాకర్, పివైఎల్ జిల్లా కార్యదర్శి వేర్పుల పరుశురాం, పసునూరు గ్రామ సిపిఐ(ఎం -ఎల్ ) మాస్ లైన్ కమిటీ కార్యదర్శి ఎరసాని అంజయ్య, స్థానికులు కమటం బుచ్చాలు,ముజ్జిగ హుస్సేన్, కమటం బాబు, కడారి లింగస్వామి, కమటం వెంకన్న, వేర్పుల ప్రశాంత్, సుదగాని మల్లయ్య, సుదగాని గణేష్, కమటం %బ%వెంకన్న, వేరుపుల నాగయ్య, తోడుసు వెంకటేశం, ఉప్పుల సోమయ్య, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా ఉంటా





**- పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన లో స్పష్టత**

గరిడేపల్లి నవంబర్ 12(నిజం చెపుతాం)అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు ఆయన గరిడేపల్లి మండలం, గడ్డిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక్క సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రము తెలంగాణ అని, ప్రభుత్వమే 80 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25 వేల కోట్ల రూపాయలతో సేకరించటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎఫ్ సి ఐ నిబంధనల మేరకు తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో రైతుల అకౌంట్లో మద్దతు ధర తో కలిపి బోనస్ డబ్బులు చెల్లించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు. మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో అధిక వర్షాలు కురవవడంతో ధాన్యం తడిచిందని, తడిచిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నదని స్పష్టం చేసారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తేమ కొలిచే మిషన్లు, ప్యాడి డ్రైయర్సు, ప్యాడి క్లీనర్స్, టార్పాలిన్లు లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించటం జరిగిందని, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే. నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిఎం రాము, తహసిల్దార్ కవిత, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# మోడీ పాలనలో కల్లోలితంగా భారత్

**- సిపిఐ నేత ధనుంజయ నాయుడు వ్యాఖ్య**



నేరేడుచర్ల, నవంబర్ 12/నిజం చెపుతాం న్యూస్:11 ఏళ్ల నరేంద్ర మోడీ పరిపాలనలో 68 ఉగ్రదాడులు జరిగి భారతదేశం అల్లకల్లోలంగా మారిందని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో సిపిఐ ప్రజా సంఘాల ముఖ్యులతో కలిసి ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు జరిగిన ప్రతిసారి వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న శాసనసభ ఎన్నికలు జరిగే సందర్భంలో దేశవ్యాప్తంగా ఉగ్రవాద దాడులు జరగటం అందులో ముస్లిమ్స్ మాత్రమే పాల్గొనడం యాదృచ్ఛిక మా తాత్కాలికమా అర్థం కావడం లేదని బీహార్ ఎన్నికల కంటే ఒకరోజు ముందు ఢిల్లీలో ఉగ్రవాద పేలుళ్ళు జరగడం అనుమానానికి తావిస్తోందనిగతంలో పహల్గం దాడిలో పాల్గొన్న వారిని ఎవరిని వదిలిపెట్టె ప్రసక్తే లేదని భూమి అంచుల్లో ఎక్కడ దాక్కున్నా వెతికి మరీ పట్టుకుంటామని ప్రధానమంత్రి, కేంద్ర హోంశాఖ మంత్రి ఉత్తర ప్రగల్బాలు పలికారని ఈరోజు వరకు ఒక్కడిని కూడా పట్టుకోలేకపోయారని కారణం ఏమిటో ప్రతి భారతీయుడు ఆలోచన చేయాలని ఎన్నికల సందర్భంలోనే ఎందుకు ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయో ఆలోచన చేయాలని ఆయన కోరారు.తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉగ్రవాద దాడులు తగ్గిపోయాయి అని ఉగ్రవాదాన్ని నక్సలిజాన్ని ఏరి వేశామని కారు కూతలు కూస్తున్నారని నిజంగా ఉగ్రవాదం సమస్య పోతే 11 ఏండ్లలో 68 దాడులు జరగటం ఏమిటి అని ఎంతో విలువైన భారత వీర జవాన్ల ప్రాణాలు కోల్పోవడం బిజెపి ప్రభుత్వ వైఫల్యం కారణం కాదా అని ప్రశ్నించారు ఆయన వెంట సూర్యపేట జిల్లా మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఉన్నారు

# అతివృష్టి అనావృష్టితో రైతులు తీవ్రంగా నష్టపోయారు

**- మండల కాంగ్రెస్ నాయకులు రామిచెట్టి నాగేశ్వరరావు**



నవంబర్ 12 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధిజూలూరుపాడు మండలం కాంగ్రెస్ నాయకులు రామ్ చెట్టి నాగేశ్వరరావు పత్తి,వరి పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడుతూ అతివృష్టి అనావృష్టి తో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు వారు వేసినపంటలు సగానికి పైగా దిగుబడులు తగ్గాయి రైతులు అప్పుల ఉబీలో కూరుకు పోయారు ప్రభుత్వం వెంటనే ఆగిన రైతు భరోసా నిధులు విడుదల చేయాలి అసలు రుణమాఫీ కానీ రైతులకు రెండులక్షల రుణ మాఫిని రైతులకు తక్షణమే రుణమాఫి చెయ్యాలి ప్రభుత్వం రైతులకు ఇచ్చినమాటను నిల బెట్టుకోవాలి అంతా భాగుంది అని భ్రమలో కొంతమంది నాయకులు ఉన్నారు అదిక రెక్టు కాదు రైతులను ప్రభుత్వ మే ఆదుకోవాలని కోరుతూ మీ రామిశెట్టి నాగేశ్వరరావు జూలూరుపాడు మండలం కాంగ్రెస్ నాయకులు

# డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

హుజూర్ నగర్ నవంబర్ 12 నిజం చెపుతాం న్యూస్డి ఎస్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూరక్తదానం చేయండిజీవాన్ని బహుమతిగా ఇవ్వండి మీ ఒక్క అడుగుమరొకరికి జీవ ఆశ డి ఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు హుజూర్ నగర్ ఓ ప్రవేట్ హాస్పిటల్ లో కరీం సాయిబుకి ఓపాజిటివ్ రక్తం అత్యవసరం కాగా డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు ని సంప్రదించగా తక్షణమే స్పందించి ఉపేందర్ నాయుడు కి ఫోన్ చేసి విషయం చెప్పడంతో వెంటనే స్పందించి ఉపేందర్ నాయుడు 27వ సారి రక్తదానం చేయడం జరిగింది ప్రతి ఒక్కరికి , ప్రతి ఒక్కరు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలనీ అన్నారు. డిఎస్ఆర్ ట్రస్ట్ తరపున ఉపేందర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు



# జన కళ్యాణ్ దివాస్‌ను జయప్రదం చెయ్యండి

**- బహుజన ఉద్యమాన్నీ బలపరచండి.**
**- బహుజన్ సమాజ్ పార్టీతోనే బహుజన రాజ్యం సాధ్యం.**
**- నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు.. కొండా చరణ్**



చర్ల నవంబర్ 12 (నిజం చెపుతాం) మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షులు కొండా చరణ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జన కళ్యాణ్ దివాస్ కార్యక్రమం నూ త్వరిత్తగతిన పూర్తి చెయ్యాలని అయన మండల నాయకులకు తెలియజేశారు. వేలాది సంవత్సరాలుగా బహుజన సమాజం కనీసం మానవ హక్కులు నోచుకోకుండా జంతువుల కంటే హీనంగా బ్రతుకులు వెల్లదీస్తున్న ఆనాటి కాలంలో మహాత్మ జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహనీయులు చేసిన పోరాటాల ఫలితంగా భారత రాజ్యాంగాన్ని సాధించుకో గలిగామని ఆయన అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు మైనారిటీలు భారత రాజ్యాంగం వల్ల మాత్రమే లబ్ధి పొందుతున్నారని నేడు అది ప్రమాదంలో పడిందని అన్నారు. మనం వెంటనే మేల్కొని మన రాజ్యాంగాన్ని పరిరక్షించుకొన్నట్లయితే ఆ రాజ్యాంగం ద్వారా సాధించుకున్న ప్రజాస్వామ్య హక్కుల్ని కోల్పోయి మన సమాజం తిరిగి కట్టు బానిసత్వంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. మన రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి సామాజిక ప్రజాస్వామ్యాన్ని సాధించడానికి బహుజన సమాజ్ పార్టీ ఒక్కటే ఒంటరి పోరాటం చేస్తూ వస్తుందని అన్నారు. నేడు బహుజనులు అందరూ బిఎస్పీకి సహకరిస్తూ ఈ మహా ఉద్యమంలో భాగస్వాములు కావాల్సిందిగా చారిత్రక అనివర్యత నెలకొని ఉన్నదని తెలిపారు. బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ కుమారి మాయావతి మాజీ ముఖ్యమంత్రి (యూపీ ) ఇచ్చిన (సర్వజన హితాయ సర్వజన సుఖాయ) అనే నినాదంతో ముందుకు సాగుతున్న బహుజన సమాజ్ పార్టీ ఉద్యమంలో మనమందరం భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా మాన్యవర్ కాన్సిరాం గారిచే ప్రారంభించబడిన జన కల్యాణ్ దివాస్ ఆర్థిక సహాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఈ బ్రహత్తర కార్యక్రమంలో యావత్ ప్రజానీకం భాగస్వాములై ఆర్థిక సహాయాన్నీ అందించి బహుజన ఉద్యమాన్ని మరింత బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు పార్టీ చర్ల మండల ఇంచార్జ్ సామల ప్రవీణ్, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్,ప్రధాన కార్యదర్శి కొప్పుల రాంబాబు, కోశాధికారి భాష, కార్యదర్శి పంబి కుమారి, సోషల్ మీడియా ఇంచార్జి చెన్నం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- రంగు మారిన పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి**



నాగారం నవంబర్ 12.నిజం చెపుతాంఐకెపి కేంద్రాల్లో ధాన్యం కొనుగో ళ్ళు వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. ఈరోజు నాగారం మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వరి పంట తడిసి ముద్దయి ఐకెపీ కేంద్రాల్లో దాన్యం మొలకెత్తిందని అలాంటి ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలకు సరిపడా గన్ని బ్యాగులు సరఫరా చేసి కొనుగోలు వేగవంతం అయ్యేలాగా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో మిల్లర్లు అనేక కొర్రీలు పెట్టి కాంటాలు వేసిన ధాన్యంలో కోతలు విధించి రైతులకు తీరని నష్టం కలిగించారని అన్నారు. మిల్లర్లు రైతాంగాన్ని దోపిడీ చేస్తూ ధాన్యానికి తరుగు తీసే విధానాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటీవల కురిసిన మెంతా తుఫాన్ మూలంగా పత్తి రంగు మారడంతో కొనుగోలు చేసే దగ్గర సీసీఐ కేంద్రాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. రంగు మారిన పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఐకెపి, పిఏసీఎస్ కేంద్రాల్లో టార్పాలిన్లు ఏర్పాటు చేసి రైతుల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చేసి ధాన్యం కేటాయించిన మిల్లులకు సకాలంలో ఎగుమతి చేయాలని అన్నారు. ధాన్యం ఏగుమతుల విషయంలో మిల్లర్లు పౌరసరఫరాల శాఖ అధికారులు కుమ్మక్కయి రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోమని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల తూకాల్లో తేడాలు లేకుండా చూసి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలన్నారు. ఇటీవల కురిసిన మెంతా తుఫాన్ మూలంగా నష్టపోయిన వరి పత్తి పంటలకు నష్టపరిహారం అందించాలన్నారు.వరి పంటకు ఎకరానికి 40 వేల రూపాయలు, పత్తికి ఎకరానికి 70000 నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు కడియం కుమార్, గుడిపూరి వెంకటేశ్వర్లు,దడిగ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా జూలూరుపాడు పోలీస్ స్టేషన్ను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

నవంబర్ 12 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి జూలూరుపాడు మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ రోడ్డు ప్రమాదాలు మరియు సైబర్ నేరాలపై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలిఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను పరిసరాలను పరిశీలించారు అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మీ,ఎస్సై బాధావత్ రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.





Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గిరిజన సంక్షేమ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**- మునిగడప రామాచారి రాష్ట్ర అకడమిక్ సెల్ మెంబర్**

భద్రాచలం నవంబర్ 12(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:గిరిజన విద్యారంగ సమస్యలను ఉపాధ్యాయుల, ఉద్యోగుల, వర్కర్ల పెండింగ్ సమస్యలన్నీ పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర అకాడమిక్ సెల్ సభ్యులు మునిగడప రామాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల మరియు బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజనం విరామ సమయంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ..గిరిజన సంక్షేమ శాఖలోని పాఠశాలలలో పనిచేస్తున్న ద్వితీయ శ్రేణి భాషా పండితుల, పీఈటీల పోస్టుల స్కూల్ అసిస్టెంట్ స్థాయికి ఉన్నతీకరించి వారికే పదోన్నతులు ఇవ్వాలని, సిఆర్టిలకు, డైలీ వేజ్ వర్కర్లకు, ఔట్సోర్సింగ్ వర్కర్లకు రెగ్యులరైజ్ చేసి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని, రాష్ట్రంలోని అన్ని గిరిజన సంక్షేమ హాస్టల్ లను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ స్కూళ్లకు నూతన ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరి చేయాలని, తదితర 16 సంవత్సరముల పెండింగ్ సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా పేరుకుపోయి ఉన్న దీర్ఘకాలిక సమస్యలపై ఉపాధ్యాయులు, ఉద్యోగులు వర్కర్ల అసంతృప్తిని దృష్టిలో ఉంచుకొని, తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్రవ్యాపితంగా మూడు దశల పోరాట కార్యక్రమాలను తీసుకోవడం జరిగిందని, మొదటి దశలో అన్ని ఆశ్రమ పాఠశాలల ముందు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని, ఈనెల 24వ తారీఖున గిరిజన సంక్షేమ జిల్లా కార్యాలయాల లేదా ఐటీడీఏ ల ఎదుట నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించాలని, వచ్చేనెల 12వ తారీఖున హైదరాబాదులోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని ఈ మొత్తం నిరసనల, ధర్నాల కార్యక్రమానికి అధిక సంఖ్యలో సంఘాలకు అతీతంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వర్కర్లు హాజరై నిరసనల, ధర్నాల నూ విజయవంతం చేయటం ద్వారా మన సమస్యలు సాధించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బి ప్రకాష్ రావు రఘునందన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# యూరప్ దేశం మాల్టాలో తెలుగువారి వనభోజనాలు

**- కే పి ఎం జి సంస్థలో పనిచేస్తున్న తెలుగు కుటుంబాల వనభోజనాలు మరియు, ఆత్మీయ సమ్మేళనం మల్టాలో ఘనంగా జరిగింది**



భద్రాచలం నవంబర్ 12(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మాల్టాలో కే పి ఎం జి సమస్తలో తెలుగు సమాజం ఇటీవల ఆనందంగా వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించినది. కే పి ఎం జి సంస్థలో పనిచేస్తున్న తెలుగు కుటుంబాలు కలిసి ఆత్మీయంగా ఒకే చోట కలిసి తెలుగు వారంతా ఒక్కటే అనే నినాదాన్ని చాటి చెప్పడం చాలా సంతోషం చాలా గర్వకారణం. అందరూ స్వదేశీ రుచులతో మంచి వంటకాలు చేసి ఎంతో ఆనందముతో అందరూ ఆ వంటకాలను ఆస్వాదించి, ఆట పాటలతో, ఎంతో సంతోషముగా ఆదివారం గడిపారు.విదేశీ భూమిలోను మన తెలుగు సంస్కృతి, ఆచార సంప్రదాయాలను పాటించడం నిజంగా చాలా గొప్ప విషయం. తెలుగు వారు ఎక్కడున్నా, మన ఆచార సంప్రదాయాలతో పాటు మన సంస్కృతిని కూడా ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం నిజంగా తెలుగువారైనందుకు మనందరం గర్వపడవలసిన విషయం. అందుకే విదేశీ భూమిలో నివసిస్తున్న మన తెలుగు వారందరూ మన సంస్కృతి ఆచారసంప్రదాయాలను పాటిస్తూ అందరూ ఒక అందమైన ఆదివారము న మన తెలుగు సంఘాలు బలపడే విధంగా వనభోజనాలు నిర్వహించడం అందరూ ఒక వేదికగా కలిసిమెలిసి సోదర భావంతో ఉండడం మన భారతదేశ సమైక్యతను, సార్వభౌమత్వాన్ని తెలియజేస్తుంది ఈ కార్యక్రమంలో ముళ్లపూడి మురళి, సురేష్ విశ్వనాథ్, గౌరవ్ జోషి, అంబటి మహేష్, వీరనారాయణ, వేణు కుమార్, రాహుల్, మల్లికార్జున్, శివ, చైతన్య, విజయ్ కుమార్, వెంకట్, చరణ్ తదితర తెలుగు కుటుంబ సభ్యులు మాల్టాలో వనభోజనాలు నిర్వహించడం చాలా ఆనందంగా సంతోషంగా ఉన్నదని తెలియజేశారు. మన సంస్కృతిని ఇతర దేశాలలో కూడా చాటి చెప్తున్నాం అనే సందేశాన్ని ఇవ్వడమే తెలుగు వారి యొక్క గొప్పతనంగా భావిస్తూ ఉన్నాం.

# డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి

**- యువత గంజాయికి దూరం ఉండాలి**
**- జీవితంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలి**
**- గంజాయి స్మగ్లర్లు ఉంటే మాకు తెలియజేయండి**
**- గంజాయి మత్తులో ఎంజాయ్ చేయకండి**
**- వేదికపై ప్రసంగిస్తున్న భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు**




భద్రాచలం నవంబర్ 12(నిజం చెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణ సీఐ నాగరాజు సారధ్యంలో డ్రగ్స్ పై చైతన్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన పోలీసు బృందాల కళా ప్రదర్శనలో మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఎటువంటి గంజాయి రవాణా జరిగిన పోలీసు వారికి తెలియజేయాలని ఆయన కోరారు యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని బ్రతుకుని నరకం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలని విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్చిన్నం చేసుకున్నారు మనకు కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని అంతేకాకుండా ఈ కళావేదిక్కు సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నానని ఆయన వివరించారు ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారుల చైతన్య కళా ప్రదర్శనలో పట్టణ పోలీస్ అధికారులు వివిధ కాలనీల మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ గడ్డం సుధాకర్ రావు ఎమ్మార్పీఎస్ మాజీ సీనియర్ నాయకులు అలవాల రాజా మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ం

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీదే గెలుపు

**- మాజీ ఎమ్మెల్యేగా కాంతారావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలది సత్యనారాయణబీ మణుగూరు నవంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం మౌనిక ఫంక్షన్ హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో గెలుపు బి ఆర్ ఎస్ పార్టీదెని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం స్థానిక మానిక రెస్టారెంట్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు తరువాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు మారుతాయి అన్నారు, ఎన్నికల కోసం దొంగ ఓట్లు సృష్టించి, గందరగోళం చేసిన అధికార పార్టీ అయినా స్థానిక ప్రజలు మాత్రంబి ఆర్ఎస్ పార్టీకే పగ్గం కట్టారని ఆయన అన్నారు మా పార్టీ సర్వే ప్రకారం కాంగ్రెస్ బిజెపి పార్టీల పై 100 కి 100% అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నామని రేగా కాంతారావు అన్నారు, ఓటమి భయంతో మా రాజ్యసభ సభ్యులు,ఎంపీ లపై భౌతిక దాడులు మా నాయకుడు కె టి ఆర్ పై దిగజారి మాట్లాడటం చాలా దురదృష్టకరమన్నారు, ఓటమి తప్పదని ముఖ్యమంత్రి దిగజారి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశాడు, నాలుగు కోట్ల ప్రజానీకం సమాధానం చెప్పే రోజు వస్తుందని, ఆరోజు కాలమే నిర్ణయిస్తుందని ఆయన అన్నారు . ఒక మహిళపై గెలుపు కొరకు కాంగ్రెస్, బిజెపి, ఎంఏఎం, ఎన్నికల కమిషనర్, పోలీసులు పనిచేసిన, మా కార్యకర్తలపై భౌతిక దాడులు చేసిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, యాదగిరి గౌడ్, అప్పారావు, రాంబాబు, మధు, రామకోటి, శీను సృజన్, తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం

కోదాడ, నవంబర్ 12( నిజం చెపుతాం ) కోదాడ పట్టణ పరిధిలో గల సెనగల రాధాకృష్ణ అనాధాశ్రమంలో భట్టు ప్రియాంక జన్మదినం సందర్భముగా ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు అనాథ పిల్లలకు ఈ రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాల్లో బట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ సంస్థ సమాజ సేవా కార్యక్రమంలో ముందుంటుందని అన్నారు అనాథ పిల్లలకు బీదవారికి చేయూతనిస్తూ ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టు ప్రియాంక ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్ ఛైర్మెన్ భట్టు శ్రీనివాస్ ,వారి సతీమణి భట్టు లీలాబాయి,



కుమారులు భట్టు కేవల్ పంత్, భద్రీ పంత్ , కోడలు సిరి పద్మ, డుంగ్రోత్ లాలు ,భట్టు వెంకటేశ్వర్లు ,భట్టు శివాజీ , రత్నావత్ తిరుమల్ లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 12 నిజం చెపుతాంఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు అందులో భాగంగానే బుధవారం పరమేశ్వర్ రెడ్డి రజితపరమేశ్వర్ రెడ్డి రామంతాపూర్ శ్రీరమణ పురం లో విస్తృతంగా పర్యటించారు శ్రీరామణపురం కాలనీలో 98 లక్షలతో జరుగుతున్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ అభివృద్ధి పనులను డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ డిఈ సాయి తరుణ్ తో కలిసి పరిశీలించారు రామంతాపూర్ శ్రీరమణ పురం చర్చి కాలనీ లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ నిర్మాణం పనులు జరుగుతున్నాయి తొందరలోనే సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమం లో శ్రీరమణపురం కాలనీ అధ్యక్షులు రాములు పి రాఘవేందర్ లుకాస్ పోలిశెట్టి సుధాకర్, జానీ బాల బాబురావు సల్లా ప్రభాకర్ రెడ్డి రత్నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి సత్తి రెడ్డి పూస శ్రీనివాస్ లుథు రెడ్డిహనుమంత రెడ్డి, సందీప్ భాస్కర్



సంతోష్ పాండు సురేష్ ఆనంద్ కృష్ణ ,రాజు సాయిబాబా,టీ నవీన్ కుమార్ బాలస్వామి జార్జ్ వినయ్, సోమశేఖర్ రెడ్డి, దేవిడ్ ,వినోద్, సాయి,,లింగం, సాయి బాబా,యాదయ్య కృష్ణ స్వామి వెంకటరెడ్డి లింగస్వామి హరిప్రసాద్ రామకృష్ణ జయపాల్ రెడ్డి వినోద్ ఆరోగ్యమ్మ, లక్ష్మి మల్లమ్మ అంజనాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 12 నిజం చెబుతాం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ 2 లో, 73 లక్షల రూపాయలతో డ్రైనేజి లైను పనులకు మల్లాపూర్ సర్వే నెం 110 లో, జిమ్ సెంటర్ అనుకోని ఉన్న ఖాళీ స్థలానికి 8.5 లక్షల రూపాయలతో ప్రహరి గోడ నిర్మాణపు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఈ సందర్భంగా గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ 2 నెలకొన్న పలు సమస్యలను పరిశీలించారు, వాటిని దశలవారిగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంసి, కాప్రా సర్కిల్, డిఈ, రూపా, ఏఈ శ్రవంతి స్థానిక కాలనీ వాసులు సుదర్శన్, రాజేష్, అల్తాఫ్, విజయ్ గౌడ్, నిరంజన్, నాగరాజు నాయకులు, రాపోలు సతీష్, తండా వాసుగౌడ్, కుంటి కృష్ణ, ఉస్మాన్, అల్లాడి కృష్ణయాదవ్, మల్లేష్, రాములు నాయక్, రఘు, శ్రీశైలం, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 12 నిజం చెపుతా%శీ% అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారుమీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ లో బాలు గురు స్వామి ఆధ్వర్యంలో జరిగిన 8వ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి , కాలనీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూరు మండలం శ్రీ సిద్ది వినాయక రైస్ మిల్లు 70 బస్తాల కోత రైతుల ఆగ్రహం

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం చెపుతాం నవంబర్ 12నిజాంసాగర్ మండల కేంద్రంలో నర్సింగ్ రావు పల్లి గ్రామ విలేజి లో మూడవ తారీఖు నాడు వరి ధాన్యం బీర్కూర్ మండలం శ్రీ సిద్ధి వినాయక రైస్ మిల్లు రైతులు ధాన్యం లోడుతో పెద్ద ఎత్తున కోత విధించారని నర్సింగ్ రావు పల్లి రైతులు పంపిన 615 బస్తాల సన్న రకం వరి ధాన్యంలో రైతుల అనుమతు లేకుండా ఏకంగా 70 బస్తాలు తరుగు తీస్తామని మిల్లు యజమాని ప్రకటించడంతో ఆగ్రహించిన రైతులు ఆరుకాలం చేసి ఎండనక వాననక పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దోపిడీ చేస్తున్నారు రైతే రాజు అంటూ రైతు పొట్ట మీద కొట్టిన మిల్లర్లకు వెంటనే అధికారులు స్పందించి ఇలాంటి దోపిడీ మిల్లర్లను మూసివేయగలరని ప్రభుత్వానికి అధికారులకు మా యొక్క రైతుల విన్నపం



# అవధూత నర్సింహా స్వామి మహిమలు అపారం

**- గురువు స్థానం మహోన్నత మైనది.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 12 ( నిజం చెపుతాం)జిల్లా కేంద్రం సుభాష్ రోడ్డు లోగల సద్గురు అవధూత నరసింహస్వామి వారి మహిమలు అపారమైన వని ప్రముఖ పారిశ్రామిక వేత్త రవీంద్ర వర్మ,జిల్లా మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారంరాత్రి స్వామి వారి ఆరాధన మహోత్సవాల్లో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్యానం చేశారు. అనంతరం మఠం కమిటీ సభ్యులు వారిని శాలువలతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలతోపాటు స్వామి వారి జీవితచరిత్ర పుస్తకం చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త రవీంద్ర వర్మ మాట్లాడుతూ గురు స్థానం మహోన్నత మైనదని సద్గురువు సంకల్పం ద్వారా తాను ఇక్కడికి రావడం స్వామి వారి సంజీవని సమాధి దర్శన భాగ్యం తమకు కలిగినందున ఎనలేని ఆనందం కలిగిందని అన్నారు ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చేర్మెన్ సదాశివారెడ్డి మాజీ మార్కెట్ చేర్మెన్ బండి వేణు గోపాల్, సరాఫ్ నాగరాజు, మనోహర్ ప్రసాద్ గౌడ్, గందె చంద్రకాంత్, యోగి అచ్యుత ఆశ్రమ సాధకులు విద్యశ్రీ గోవర్ధన్ శారి, అర్చకులు రామకృష్ణ మఠం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ వెంకటేశ్వర్లు.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 12 ( నిజం చెపుతాం)ఇటీవల ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల ఘటన జరిగిన నేపథ్యంలో నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు జిల్లా కేంద్రంలోని ఓల్డ్ బస్టాండ్ దగ్గర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, నిర్లక్ష్యంగా వదిలిన సంచులు, వాహనాలు లేదా అనుమానాస్పద వస్తువులు కనిపించినప్పుడు, కొత్త వ్యక్తులు కనబడిన తక్షణమే పోలీసు స్టేషన్‌కి లేదా డయల్ 100 నంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు.ప్రజల సహకారంతోనే సమాజ భద్రత సాధ్యమని




ఆయన తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి అందరూ జాగ్రత్తగా ఉండాలని, పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గాయత్రి, పట్టణ పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం కళాకారులకు తీరని లోటు

నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 12 ( నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత, గాయకుడు అందెశ్రీ మరణం కళాకారులకు తీరని లోటని ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమానికి ఊపిరిగా అందెశ్రీ రచించిన గీతాలు తెలంగాణ రాష్ట్ర చరిత్ర పుటల్లో నిలిచాయని, సృష్టి ఉన్నంత వరకు అయన పాటలు బ్రతికె ఉంటాయాని తెలంగాణ ప్రభుత్వం అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకొవాలని తెలంగాణలోని ప్రతి జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వం అందెశ్రీ విగ్రహన్ని ఏర్పాటు చేయాలని అయన ఆత్మకు శాంతిని చేకూర్చి వారి కుటుంబసభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాధించాలని కోరారు.

# 14 నుండి అమీర్ పేట్ లో కార్తీక మహోత్సవాలు...

సోమాజిగూడ, నవంబర్ 12(నిజం చెప్తాం): శివ కేశవులకు అత్యంత ప్రీతి పాత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నవంబర్ 14 నుండి 16 వరకు మూడు రోజుల పాటు అమీర్ పేట్ ఎం సి హెచ్ మైదానంలో కార్తీక మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు హైబిజ్ వన్ ఫౌండర్, ఎం డి డాక్టర్ జె. సంధ్యారాణి, పాండు రంగా రావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భగవత్ సంకల్పంగా ఈ కార్తీక మహోత్సవాలను హైబిజ్ వన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ మహోత్సవాలలో పూజలు, హోమాలు, వ్రతాలు, పారాయణాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14 న గణపతి హోమం తో కార్యక్రమం ప్రారంభమై 16 రాత్రి కార్తీక పురాణ విశిష్టత ప్రవచనంతో మహోత్సవాలు ముగియనున్నట్లు, భక్తులు పెద్ద




సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాలను విజయవంతం చెయ్యాలని కోరారు.

# కమ్మ సంఘానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలి

సోమాజిగూడ, నవంబర్ 12(నిజం చెప్తాం): కమ్మ సంఘానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉండాలని, కృతజ్ఞతగా జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలిపామని కమ్మ సంఘలా సమైక్యా సభ్యులు తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డు రవిశంకర్, జి, రామక్రిష్ణ ప్రసాద్లు మాట్లాడుతూ...కమ్మ సంఘం పిలుపుమేరకు 45 వేల ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం జరిగిందనీ తెలిపారు. భవిష్యత్తులో తమ సంఘానికి అభివృద్ధి కృషి చేసే పార్టీలకే తమం పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తమ సంఘానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. 14 న జరిగే



విజయోత్సానికి తమంతా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు తులసి, వాసిరెడ్డి శ్వేతా రెడ్డి,రంగారావు, ఉదయ్ కిరణ్, కే శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# సంబరంలా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు.!

**- ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్.!**

షాద్ నగర్ నవంబర్ 12 (నిజం చెపుతాం)బీ మేం పాలకులం కాదు సేవకులం,ప్రజల కోసమే మా ప్రభుత్వం పనిసెస్తుందని నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు.బుధవారం ఫరూక్ నగర్ మండలంలోని దేవుని బండ తాండలో లబ్ధిదారులు జ్యోతి శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్ లకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను స్థానిక సర్పంచ్ మధులత మోహన్ నాయక్ లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,,,ఎన్నో ఏళు ్లగా సొంతంగా ఇండ్లు లేనివారికి ఇందిరమ్మ ఇండ్లను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.మేమేప్పుడు సేవకులమే కానీ పాలకులం కాదని,ప్రజా సంక్షేమం కోసమే మా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బి.శంకర్ జోతి, ఎం.శ్రీను శాంతిమాజీ సర్పంచ్ లు, లక్ష్మరెడ్డి, మధులత, మోహన్ నాయక్, కరోలా యాదయ్య, చక్కటి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ బొమ్మ అరుణ అంజయ్య గౌడ్,బ్యాక్ కాంగ్రెస్ అదేక్షుడు బాలరాజ్ గౌడ్, సిపిఎం ఈశ్వర్ నాయక్, పవన్ నాయక్, మాజీ డిప్యూటీ రమేష్ నాయక్, రాజు నాయక్,సుమన్ నాయక్, గ్రామ అదేక్షుడు వీరేష్ నాయక్, దష్ రద్ నాయక్, సుమన్ నాయక్,శంకర్ నాయక్, శంకర్ నాయక్, లక్ష్మిన్ నాయక్, చందు నాయక్, గోపాల్ నాయక్, శ్రీను నాయక్, బబ్లు నాయక్, హిరమన్ నాయక్.తదితరులు పాల్గొన్నారు...



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మాడ్గుల నవంబర్ 12 ( నిజం చెపుతాం): మండల పరిధిలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన బుర్రి గిరి అనారోగ్యంతో బాధపడుతూ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, సింగిల్ విండ్ డైరెక్టర్ కళ్ళు రాజ వర్ధన్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి చెరో 3వేల చొప్పున 6వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ బిఆర్ ఎస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ సీత బిక్కయ్య, దార్ల గణేష్,తోలు నీలయ్య,



సీత సురేష్,బుర్రి శీను, ఏర్పుల రాములు, గానిపల్లి నరసింహ, సీతా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవ వేడుకలు

సోమాజిగూడ, నవంబర్ 12(నిజం చెప్తాం): నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ వెల్లడించింది.ఈ మేరకు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లొ ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం కార్యదర్శి, ఉపాధ్యక్షులు పల్లె బోయన అశోక్ ముదిరాజ్, వెంకట నర్సయ్య మాట్లాడుతూ... 11వ వార్షికోత్సవంతో పాటు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో ముదిరాజ్ జెండా ఎగరవేసి ర్యాలీలు నిర్వహించి సంబరాలు జరుపుతామన్నారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఏర్పడి 11 సంవత్సరాలు గడిచిందన్నారు. తమ పోరాటాల ఫలితంగా కోకాపేటలో ముదిరాజ్ భవనం కోసం 300 కోట్ల విలువైన ఐదు ఎకరాలు స్థలాన్ని సాధించడం జరిగిందన్నారు. అలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామి ప్రకారం 42% విద్యా ఉద్యోగ రిజర్వేషన్లు తమకు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీ డీలో ఉన్న ముదిరాజులను బిసిఏ లో మార్చాలన్నారు. ముద్రాజ్ సొసైటీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.మత్స్య సంపదపై ముదిరాజులకు హక్కులు ఉండే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. మత్స్యశాఖకు 3వేల కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసయ్య, వరుణ్ రాజ్, బల్ల సత్తయ్య, బొమ్మల స్వామి, వరుణ్ రాజ్, ఉప్పరి నారాయణ, నూతి చలపతి తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కావాలి

సోమాజిగూడ, నవంబర్ 12(నిజం చెప్తాం): మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం కావాలన్న లక్ష్యంతో ప్రజల్లో అవగాహన కల్పించే సదుద్దేశ్యంతో నవంబర్ 14 న సంజీవయ్య పార్క్ నుండి నెక్లేస్ రోడ్డు వరకు రన్ ఫర్ నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వేక్ అప్ హ్యూమానిటీ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సయ్యద్ నూర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పెరిగి పోతున్న డ్రగ్స్ వినియోగం నుండి ప్రజలను ముఖ్యంగా యువతను రక్షించాలన్న ఆలోచనతో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం ఈ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కేంద్ర



మంత్రి అనురాగ్ ఠాకూర్, రాష్ట్ర మంత్రి అజారుద్దీన్ లతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొననున్నారని,ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఈవెంట్ లో పాల్గొని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు.

# పాఠశాల భవన నిర్మాణ పనుల పరిశీలన

**- రాష్ట్ర విద్య మౌలిక వసతుల మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి..**

మాడ్గుల నవంబర్ 12(నిజం న్యూస్): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 కోట్ల వ్యాయంతో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను రాష్ట్ర విద్య మౌలిక వసతుల మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ సఫిమియా,ఈఈ రాంకుమార్,డి ఈ కల్మనుద్దీన్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను నాణ్యతగా చేపట్టాలని వారికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి సమాజానికి మార్గదర్శకులుగా నిలపాలని పాఠశాల ఉపాధ్యాయ బృందానికి సూచించారు. అందులో భాగంగా వంటగదిల నిర్మాణం, పాఠశాల ఆర్సి, కోర్ట్ గ్రౌండ్ లెవెల్ పర్యవేక్షించారు.త్వరి తగిన భవన నిర్మాణ పనులను పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా ప్రాథమిక



పాఠశాలలో భవిత సెంటర్ పిహెచ్ సి విద్యార్థుల కొరకు తరగతి గదుల ఏర్పాటు చూయించారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సరిత,మండల విద్యాధికారి సర్దార్ నాయక్,ఏఈ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులు దేవయ్య,జాక్వీన్ రెడ్డి, జానకిరామ్, వందేమాతర ఫౌండేషన్ ఇన్చార్జి నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మసన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ పై అవగాహన సదస్సు


ఇచ్చోడ నవంబర్ 12,(నిజం చెపుతాం): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆదేశాలతో ఇచ్చోడ మండలోని గ్రామం కోకస్ మన్నూర్ జెడ్ పి ఎస్ ఎస్ స్కూల్ లో సిపిఆర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు .వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అలాగే కర్డియో పుల్ మొనరి రిసీవ్ సెషన్ రెస్క్యూ బ్రీతింగ్ (సిపిఆర్)ను ఏ విధంగా చేయాలో చేసి చూపించడం జరిగింది .గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారు. కావున ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుందనీ పేర్కొన్నారు.సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకుని అవకాశం ఉంటుందని అదే అదే విధంగా మెడికల్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో



ఇచ్చోడ పిహెచ్సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బ్రహ్మానంద రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ కైలాస్,తులసి, అహల్య దేవి, ఉపాధ్యాయులు ,ఆశ కార్యకర్త పాల్గొన్నారు.

# రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యను సన్మానం

**ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ**



ఇచ్చోడ నవంబర్ 12,(నిజం చెపుతాం): ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి మొదటిసారి వచ్చిన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అలాగే మాజీ మంత్రివర్యులు స్వర్గీయ సీ రామచంద్రారెడ్డి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి గతంలో వారితో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేస్తూ జిల్లావ్యాప్తంగా ఉన్న మాదిగలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకుపోతూ పరిష్కార మార్గం చూపాలని కోరడం జరిగింది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారనీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు.

## పలువురిని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్!!

జన్నారం,నవంబర్ 12,(నిజం చెపుతాం న్యూస్) ఇంద్రవెల్లి మండలానికి చెందిన దన్వే సంజీవ్,కేంద్రే యోగేష్ లు అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ మరియు కాచిగూడలోని సాయి కృష్ణ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఈరోజు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.



## నారాయణ రెడ్డి కి అమ్మ నాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

లోకేశ్వరం, నవంబర్ 12 (నిజం చెపుతాం) పవిత్ర పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ ఆలయ నూతన కమిటీ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మామిడి నారాయణ రెడ్డి బుధవారం దర్శోర గ్రామంలో అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఫౌండేషన్ చైర్మన్ యం ఆంజనేయులు మాట్లాడుతూ ఆయన మును ముందు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని అడెల్లి పోచమ్మ తల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, లచ్చా రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, మునీరుద్దీన్, సాయినాథ్ గౌడ్, మెడికల్ రవి ఉన్నారు.



# గిరిజన రైతులు అన్ని రంగాల్లో రాణించాలి

**-ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

లోకేశ్వరం, నవంబర్ 12( నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని నరసింహ నగర్ తండా గ్రామంలో బుధవారం పి.వి. నరసింహ రావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్ రాజేంద్రనగర్ హైదరాబాద్, వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన రైతుల పేదరిక నిర్మూలన మరియు పోషకాహార లోపం కోసం పౌల్ట్రీని ప్రోత్సహించడంలో భాగంగా రాజశ్రీ కోళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొని రాజశ్రీ కోళ్ల పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వర మండల అధికారులు, బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.




## ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

ఆదిలాబాద్ నవంబర్ 12,(నిజం చెపుతాం): అదిలాబాద్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ బుధవారం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ ఇందిరా ప్రియ దర్శిని స్టేడియం లో ఆదిలాబాద్ పార్లిమెంట్ సభ్యులు ఎంపీ గోడం నగేష్ తో పాటు కలసి యూనిటీ మార్చ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ మాట్లాడుతూ సర్దార్ పటేల్ హైదరాబాద్ నిజం నవాబు ను రజాకర్ల పాలనను అంతమొందించి తెలంగాణ ప్రాంత ప్రజలను విముక్తి చేసేనా గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామల , బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపెల్లి గంగాధర్, బొండ్ల వెంకట్ స్వామి, కుంట నారాయణ, కనపర్తి చంద్రకాంత్, రాకేష్, వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.



## వడూర్ లో బాధిత కుటుంబాలను పరామర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

నేరడిగొండ నవంబర్ 12( నిజం న్యూస్, రిపోర్టర్): నేడు నేరడిగొండ మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన సయ్యద్ హష్మత్ తండ్రి మరియు అదే గ్రామానికి చెందిన మాజీ పెద్ద కాపు రంగుడ్ల చిన్న రాజేశ్వర్ ఇటీవలే మృతి చెందగా ఈ రోజు వారి ఇంటికెళ్ళి పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆడే వసంతరావు ఆత్మ డైరెక్టర్ కుంట శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి పాలశంకర్,ఆసిఫ్,ఇసాక్,కపిల్ దేవ్ బొలిశెట్టి రాములు,మురళి గౌడ్, ఎండి సద్దాం, షకీల్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదు

– జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ నవంబర్ 12,(నిజం చెపుతాం): విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల కోసం అవసరమైన మీసేవ ధ్రువపత్రాలు నివాసం, ఆదాయం, %జుఔ, జుదీజ, ూదీజ%, కుటుంబ సభ్యుల ధ్రువపత్రం, జననం/మరణం లేట్ రిజిస్ట్రేషన్ మొదలైనవి) పొందడానికి ఇకపై నోటరైజ్డ్ అఫిడవిట్ అవసరం లేదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు.తహసీల్దార్ కార్యాలయాల్లో నోటరైజ్డ్ అఫిడవిట్ అడగడం వలన పేద ప్రజలకు అదనపు ధన వ్యయం, సమయ నష్టం జరుగుతున్నదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడంతో, ఇకపై అలాంటి అఫిడవిట్‌లు లేదా గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ సమర్పించాల్సిన అవసరం లేకుండా మినహాయింపు ఇచ్చినట్లు చెప్పారు. ఇవి లేని పక్షంలో సెల్ఫ్ అఫిడవిట్ జతపరిచినచో తహసీల్దార్‌లు సర్టిఫికేట్‌లను త్వరితగతిన ధృవీకరించి జారీ చేయాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. అయితే, ఈ సడలింపును దుర్వినియోగం చేసి తప్పుడు పత్రాలు సమర్పించే వారిపై సంబంధిత సర్టిఫికేట్ రద్దు చేయడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై వివరాల కోసం %వ%-డిస్ట్రిక్ట్ మేనేజర్ బి. రవి (ఫోన్: 9989201470)ని సంప్రదించాలని ఆయన సూచించారు.

## గుంతలమయమైన రోడ్డు... పట్టించుకోని అధికారులు

వలిగొండ నవంబర్ 12 (నిజం చెపుతాం) గుంతలమయమైన రోడ్డు గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులు భయపడుతున్న సంఘటన మండల పరిధిలోని వెలువర్తి గ్రామ శివారులో కేర్చిపల్లి గ్రామానికి వెళ్లే బీటి రోడ్డులో కనిపిస్తుంది. అక్కడక్కడ బీటి రోడ్డు పాడైపోయి కంకరతేలి గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడి చీకట్లో ప్రయాణించే వాహనదారులకు



రంధ్రాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేసి ప్రమాదాల భారీన పడకుండా ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నేరడిగొండ నవంబర్ 12( నిజం న్యూస్, రిపోర్టర్ ): ఈ రోజు బోథ్ మండల కేంద్రంలో స్థానిక రైతు వేదికలో బోథ్ మరియు సొనాల మండలాలకి చెందిన బోథ్ (75) సోనాల (42) వివిధ గ్రామాలకు చెందిన 119 చెక్కులను లబ్ధరులకు అందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరు ఈ పథకంతో లబ్ధి పొందాలి అని అన్నారు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఆలోచనకి నిదర్శనం ఈ పథకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గంగారాం కుర్మె కుటుంబ సభ్యులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ నవంబర్ 12( నిజం న్యూస్, రిపోర్టర్ ):ఈ రోజు నేరడిగొండ మండల కేంద్రనికి చెందిన గంగారాం కుర్మె ఇటీవలే స్వర్గీయులైనా విషయాన్ని తెలుసున్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఈ రోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు మండల నాయకులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, డాక్టర్ జహీర్, రాథోడ్ సురేందర్ ఏలేటి రవి రెడ్డి, పందరి కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



## గంజాయి అమ్ముతున్న నలుగురు యువకులపై కేసు నమోదు

**- మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి.**

మహబూబాబాద్,నవంబర్,12, టౌన్ రిపోర్టర్(నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలో టౌన్ ఎస్ఐ టి. అశోక్ తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పత్తిపాకలో గల ఒక ఇంటిలో తనిఖీలు చేయగా అక్కడ నలుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా వారిపేర్లు 1) మండల సంతోష్ కుమార్, కోయచెలక గ్రామం, ఖమ్మం 2) షేక్ షకీల్ కంకరబోర్డు కాలనీ, మహబూబాబాద్, 3) గుగులోతు అనిల్, గండి తండ, కొల్లాపూర్ గూడూరు మం,, 4) ఇస్లావత్ సాయి గణేష్ ఏ గణేష్ మార్కండేయ టెంపుల్ కాలనీ, మహబూబాబాద్ అని చెప్పి వేరే ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి స్థానిక యువకులకు ఎక్కువ ధరలకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు..వారిని చెక్ చేయగా, వారి వద్ద నుంచి ఒక ప్యాకింగ్ చేసిన కవర్ ని సుమారు 85,000/- రూ,,ల విలువైన ఒక కిలో 750 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, నలుగురు యువకుల వద్ద నుండి 4 సెల్ ఫోన్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి, అరెస్ట్ చేసినామని మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలియపరచినారు.



# దొంగతనం కేసులో ముగ్గురికి రిమాండ్

**- తొర్రూరు ఎస్సై జి. ఉపేందర్**

తొర్రూరు, నవంబర్ 12(నిజం చెప్పుతాం)మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలో జరిగిన దొంగతనం కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగింది. డీటెయిల్స్: తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన శివార్ల ఎల్లమ్మ ఇంట్లో అక్టోబర్ 16న ఎల్లమ్మ కుటుంబ సభ్యులు వరంగల్‌కు బంధువులను ట్రైన్ ఎక్కించడానికి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి రూ.1.90 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను దొంగిలించారు.ఈ ఘటనపై ఎల్లమ్మ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ముగ్గురు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించాగా, విచారణలో వారు చేసిన దొంగతనాలను అంగీకరించగా, వెండి వస్తువులు మరియు జడ్చర్ల, పర్వతగిరి ప్రాంతాల్లో చోరీ చేసిన రాగి, ఇత్తడి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్ట్ అయినవారు పొన్నాల శివశంకర్ (సత్యనారాయణపురం, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), తన్నీరు శివ (స్వరూప్ నగర్, ఉప్పల్, హైదరాబాద్), పొన్నాల రేణుక (సత్యనారాయణపురం, పాల్వంచ) అని పోలీసులు తెలిపారు.ముగ్గురినీ కోర్టులో హాజరుపరిచి ఖమ్మం జిల్లా జైలుకు రిమాండ్ కు తరలించడం జరిగింది.

## పంట నమోదు,ఎరువుల పంపిణి కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**-కోరం కనకయ్య.**

బయ్యారం:నవంబర్.12.(నిజం చెపుతాం)మండలంలో ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానిని అధిగమించేందుకు ప్రతి రైతుకు పంట నమోదు సమగ్ర ఎరువుల యాజమాన్య కార్డు అందించి వాటి ద్వారా ఎరువులు,విత్తనాల పంపిణీ చేయడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని కొత్తపేట రైతు వేదిక హాలులో జరిగిన రైతుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రైతుల ఎరువులు,విత్తనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా రోల్ మోడల్ గా చేసేందుకు బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు వినూత్నంగా ఆలోచించి,ప్రతి రైతుకు కార్డు అందించి దాని ద్వారానే రైతులకు ఎరువులు,విత్తనాల పంపిణీ సరఫరా చేయడం జరుగుతుందని, రాబోయే కాలంలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,సాగు చేసే ప్రతి రైతుకు ఎరువుల పంపిణి కార్డు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఆయా క్లస్టర్లలోని వ్యవసాయ అధికారులు ఆయా రైతులకు కార్డులు అందించి ఎటువంటి ఎరువులు, విత్తనాలు ఇబ్బందులు లేకుండా చూస్తారని ఎమ్మెల్యే తెలిపారు.దీనినే రాష్ట్రంలో రోల్ మోడల్ గా ప్రతి సాగు రైతుకు కార్డు ద్వారా పంపిణీ చేసి ఎటువంటి విత్తన, ఎరువుల కొరత లేకుండా చూడటం జరుగుతుందని తెలిపారు. రైతు కార్డు ద్వారా వారు పండించిన పంటలను విక్రయించేందుకు సులభతరంగా ఉండి ఏ ఏ పంటలు వేస్తున్నారో ఏ మేరకు ఎరువులు అవసరం ఉంటుందో వ్యవసాయ అధికారుల వద్ద డెటా ఉంటుందని తెలిపారు.దీని రూపకల్పన చేసిన ఏవో రాజును ఎమ్మెల్యే అభినందించారు.దీనిని రాష్ట్రంలో రోల్ మోడల్ గా ప్రవేశపెట్టేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ప్రత్యేక కార్యాచరణ తీసుకోనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్, తహశీల్దార్ నాగరాజు,ఎంపీడీవో దీపిక,మాజీ సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్,నాగరాజు తేజస్విని,అఖిల్,మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బీసి ఆక్రోశ సభను విజయవంతం చేయండి

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) నవంబర్ 12: భూపాలపల్లి కేంద్రంలో బుధవారం రోజున 42% బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నవంబర్ 15న జరిగే బీసీ ఆక్రోశ సభ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ క్యాతం మహేందర్ మాట్లాడుతూ గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు మరియు విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు ,విద్యా అవకాశాలు కోల్పోయారు,

# సైబర్ నేరాలు మాదక ద్రవ్యల పట్ల అవగాహన సదస్సు



మహబూబాబాద్, నవంబర్, 12, క్రైమ్ రిపోర్టర్ (నిజ%శీ% న్యూస్) బుధవారం ఈనాడు ఈటీవీ ఆధ్వర్యంలో ఆన్లైన్లో జరుగు మోసాల పట్ల అప్రమత్తత, మాదక ద్రవ్యాల నిర్మూలన పై చైతన్యం కార్యక్రమంలో మోడల్ స్కూలో నిర్వహించారు రూరల్ సిఐ సర్వయ్య విద్యార్థునిలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికలు మంచి ఆత్మవిశ్వాసం కలిగి ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి రావాలని, ఇతర వ్యామోహాలకు లోనై జీవితాలు ఆగం చేసుకోవద్దని, చదువునేర్పిన గురువులకు, తల్లి తండ్రులకు మంచిపేరు తేవాలని ఆ తర్వాతనే వివాహం గురించి ఆలోచన చెయ్యాలని సూచించారు, మరియు సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో విద్యార్థులు సైతం ఎక్కువగా ఆన్లైన్ మోసాలకు గురవుతున్నారని అట్టి నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియపరచినారు, ఇంట్లో తల్లి తండ్రులకు, పెద్దలకు కూడా ఇట్టి నేరాలపట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి మరియు స్థానిక పోలీస్ వారికి పిర్యాదు చెయ్యాలని తెలియపరచినారు మాదకద్రవ్యాలకు ఎవరు అలవాటు కాకుండా మీ జీవితాలను మీరే కాపాడుకోవాలి మత్తుకు అలవాటై ఎంతోమంది వారి జీవితాలను వారే పతనం చేసుకున్నారు ఎవరు మత్తుకు అలవాటై తమ తల్లిదండ్రులను శ్లోకసద్రంలో ఉ ంచొద్దని కోరారు ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది 6 తరగతి నుండి ఇంటర్ విద్యార్థులు డిఎస్పి తిరుపతి రావు రూరల్ సీఐ సర్వయ్య రూరల్ ఎస్సై దీపిక , బ్లూ కోర్ట్ సిబ్బంది రాందాసు, ఈర్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్ రావు, స్కూల్ టీచర్స్ పాల్గొన్నారు.

# పానుగల్ మండల ఎస్సైని సస్పెండ్ చేయాలి..





**- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)బాధితులు పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేయని పానుగల్ ఎస్సై శ్రీనివాస్.తెలరాళ్లపల్లి తాండకు చెందిన బాబు నాయక్ ను పోలీస్ స్టేషన్ కు పిలిచి మంత్రి మనుషులపైనే దౌర్జన్యం చేస్తావా నీపై కేసు పెట్టి జైలుకు పంపిస్తా అని బెదిరించిన పానుగల్ ఎస్ఐ శ్రీనివాస్.వనపర్తి జిల్లా కేంద్రంలోని మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిగిరిజన బిడ్డ బాబు నాయక్ ప్రాణహాని జరిగితే పోలీసులే బాధ్యత వహించాలి.అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలి.అక్రమ ఇసుక మాఫియాపై చర్యలు తీసుకోవాలి.కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆగడాలు మితిపోరుతున్నాయని పోలీస్ అధికారులు కూడా అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ బి.ఆర్.ఎస్ నాయకులను, కార్యకర్తలను వేధిస్తున్నారని మాజీ ఎం.ఎల్.ఏ బీరం.హర్షవర్ధన్ రెడ్డి మండిపడ్డారు.తెల్లరాలపల్లి తాండలో బాబు నాయక్ కుటుంబంపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండిస్తూ జిల్లా ఎస్.పి ని కలసి పానగల్ ఎస్. ఐపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.బాబు నాయక్ ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నారని వారికి ఏమైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు.కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎద్దేచ్చగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందంది అని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశములో మాజీ ఎం.పి.పి శ్రీధర్ రెడ్డి,జిల్లా ఎస్.టి.సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయక్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,మండల అధ్యక్షులు వీర సాగర్,కో కన్వీనర్ తిలక్,సుధాకర్ యాదవ్,రాజేశ్వర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి





**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజిని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)నేడు వనపర్తి జిల్లాలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ తో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టు లలో పెండింగ్ లొ ఉన్న క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మైంటెనెన్సు కేసులు, గృహహింస చట్టం క్రింద నమోదైన కేసులు, ప్రమాద భీమా క్లెయిమ్ కేసులు, సివిల్ కేసుల పరిష్కారం కొరకు స్పెషల్ లోక్అదాలత్ ఈ నెల 15.11.2025 నాడు నిర్వహించడం జరుగుతుంది. కావున కక్షిదారులు ఈ స్పెషల్ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి రజని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కార్తీక్ రెడ్డి, డిఫెన్స్ కౌన్సిల్స్ మరియు జిల్లాలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ మరియు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం కల్పించాలి





**- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నేడు న్యాయవాదుల రక్షణ చట్టం కొరకై అలంపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు చేపట్టిన ఛలో హైదరాబాద్ మహా పాదయాత్రలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...ప్రభుత్వం తరుపున న్యాయవాదుల అండగా ఉ ండేందుకు ముఖ్యమంత్రి, అడ్వకేట్ వెల్ఫేర్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలని కృత నిశ్చయంతో ఉన్నారని తెలియజేసారు.న్యాయవాదుల రక్షణ చట్టంకు సంబంధించి గతంలో టీపీసీసీ అధ్యక్షులుగా శ్రీ.రేవంత్ రెడ్డి నాడు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి శ్రీ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లును ఇప్పటికే రూపొందించడం జరిగిందని తెలియజేశారు.న్యాయవాదుల రక్షణ హక్కు చట్టానికి సంబంధించి డ్రాఫ్ట్ బిల్లుపై ముఖ్యమంత్రి తో చర్చించి, రాబోయే అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ పెట్టించి, బిల్లును ఆమోదింప చేసేందుకు తనవంతు ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్యే జియంఆర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు న్యాయవాదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లడానికి షరతు విధించిన షేక్ హసీనా

బంగ్లాదేశ్‌కు తిరిగి రావడానికి షేక్ హసీనా ఒక షరతు విధించారు. తాను స్వదేశానికి తిరిగి రావాలంటే బంగ్లాదేశ్‌లో అందరి భాగస్వామ్యంతో కూడిన ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని ఆమె అన్నారు. గత ఏడాది రిజర్వేషన్ల అల్లర్ల నేపథ్యంలో అక్కడి నుంచి వచ్చిన షేక్ హసీనా భారతదేశంలో ఒక గుర్తు తెలియని ప్రాంతంలో తలదాచుకుంటున్నారు. బంగ్లాలో అవామీ లీగ్ పార్టీపై నిషేధం ఎత్తివేసి, స్వేచ్ఛాయుతమైన, న్యాయమైన ఎన్నికలను నిర్వహించినప్పుడే తాను తిరిగి వెళతానని ఆమె స్పష్టం చేశారు. అటువంటి పరిస్థితులనే అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని షేక్ హసీనా పేర్కొన్నారు. ప్రస్తుతం యూనస్ నేతృత్వంలో అధికారంలో ఉన్న తాత్కాలిక ప్రభుత్వం తీవ్రవాద శక్తులకు అధికారం ఇస్తూ భారత్‌తో ఆ దేశ సంబంధాలను ప్రమాదంలో పడేస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

# వయోవృద్ధుల వారోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ





**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అంతర్జాతీయ యోధుల వారోత్సవాల సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1న ఉండగా, ఆ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఇప్పుడు నవంబర్ 12వ తేదీ నుంచి నవంబర్ 19వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంక్షేమ శాఖ అధికారులు తెలియజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో వృద్ధుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారి అనుభవం, మార్గదర్శనం కొత్త తరానికి ఆదర్శమని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని, వారిని సంతోషంగా, గౌరవప్రదంగా జీవించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఏడు రోజులపాటు వయోవృద్ధుల కోసం ఆరోగ్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన సదస్సులు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ 19వ తేదీన ఐడిఓసిలో వయోవృద్ధులకు జిల్లాస్థాయి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, డిపిఆర్ఓ సీతారాం, వయోవృద్ధుల కమిటీ సభ్యులు ఎస్ ఎస్ రామారావు, నారాయణరెడ్డి, నాగేంద్ర స్వామి, అహ్మద్ అమీర్, సత్తార్, చిన్నమ్మ తామస్, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివే విద్యార్థి ఎప్పుడూ ఓడిపోడు





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని బండారు నగర్ కాలనిలోని ఆద్య కానిస్టేబుల్, ఎస్సై కోచింగ్ సెంటర్ ను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. పోలీసు పరీక్షల్లో లెక్కల పట్టు, సమయపాలన, దృష్టి కేంద్రీకరణ అత్యంత కీలకమని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మీరు ఎస్సై, కానిస్టేబుల్ కావాలని లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. ప్రతీ విజయానికి క్రమశిక్షణ, కృషి, సమయపాలన పునాదులు.నేను కూడా మీలాగే విద్యార్థి దశలో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్నాను. విజయానికి కేవలం కలలు కాదు, క్రమబద్ధమైన సాధన కావాలి. రోజూ నిర్దిష్ట సమయపట్టికతో లెక్కల సాధన చేయడం, మాక్ టెస్ట్ ల ద్వారా తన బలహీనతలను గుర్తించడం మీ లక్ష్య సాధనానికి దారి చూపుతుంది. మీరు సాధించే ప్రతి సెకను లెక్కలోకి వస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, “మీ ప్రయత్నం శ్రమతో, నిబద్ధతతో ఉంటే పోలీసు ఉద్యోగం ఖాయం. ప్రతి లెక్క, ప్రతి సూత్రం మీద పట్టు సాధిస్తే పరీక్ష భయం మీకు ఉండదని, అభ్యర్థులకు చదువులో నిబద్ధత, శారీరక దృఢతతో పాటు మానసిక స్థైర్యం కూడా అవసరమని వివరించారు. విద్యార్థులు ఎస్పీ ప్రసంగం ద్వారా ఉత్సాహభరితంగా స్పందించారు. రోజూ లెక్కలు సాధన చేయండి విజయం మీ చేతుల్లోనే ఉంటుందని ఎస్పీ తెలిపారు.అనంతరం కోచింగ్ సెంటర్లో గ్రాండ్ టెస్టులో ఉ త్తమ మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ యాజమాన్యం, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా డిసిఆర్బీ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బాలాజీ నాయక్

**- సేవాధర్మం, సమయపాలనతో పనిచేస్తేనే అధికారికి ప్రజల గుండెల్లో స్థానం జిల్లా ఎస్పీ**

**- ప్రజలతో మర్యాదగా, విధుల్లో నిజాయితీతో వ్యవహరించాలి ఎస్పీ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా డిసిఆర్బీ (జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) డీఎస్పీగా బాలాజీ నాయక్ బుధవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీసు వృత్తి ఒక సేవాధర్మం. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, సానుభూతితో పరిష్కరించడమే నిజమైన పోలీసు ధర్మం. విధుల్లో నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలనతో వ్యవహరిస్తే ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం సంపాదించవచ్చు. మీరు పనిచేసే ప్రతి రోజు ఒక ప్రేరణగా ఉండాలి, ప్రజల నోట ఒక మంచి మాట వినిపించాలి అదే మీకు లభించే గొప్ప బహుమతి” అని సూచించారు.బాలాజీ నాయక్ ఇంతకుముందు రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ ట్రాఫిక్ ఏసీపీగా విధులు నిర్వహించి వనపర్తి జిల్లాకు బదిలీపై వచ్చి ఈ రోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.వనపర్తి డిసిఆర్బీ డీఎస్పీ ఉమా మహేశ్వరరావు డీజీపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు





**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వి.రజని**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 12 (నిజం చెపుతాం) నవంబర్ 14 రోజు నిర్వహించుకునే జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు వనపర్తి జిల్లా కొత్తకోటలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ పాఠశాల మరియు కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని విద్యార్థులకు బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వాహనాల చట్టం, ఉచిత మరియు నిర్బంధ విద్య హక్కు చట్టం, డ్రగ్ అబ్యూస్ మరియు సైబర్ క్రైమ్స్ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా చైల్డ్ రైట్స్, సేవ్ గర్ల్ చైల్డ్ మరియు పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం వంటి అంశాలపై ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు.మరియు ఉచిత న్యాయ సలహాల కొరకు ఎన్ ఎ ఎల్ ఎస్ ఎ 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమాలలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ శ్రీదేవి, రఘు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయితే వైఎస్సార్ కిట్





### -ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 12 (నిజం చెపుతాం)ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసే మహిళలకు వైఎస్సార్ (వైఎస్ఆర్) కిట్‌ను అందజేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశా కార్యకర్తలకు యూనిఫాం (చీరలు) ల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆశా కార్యకర్తలు ప్రజా ఆరోగ్య రంగంలో పోరాట సైనికులుగా సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు సూచనలు ఇవ్వడం, వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం, సురక్షిత ప్రసవాలు కోసం అవగాహన కల్పించడం వంటి పనుల్లో ఆశా కార్యకర్తల సేవలు అమూల్యమని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రసవాలను ప్రభుత్వ దవాఖానల వైపు మళ్లించేందుకు సర్కార్ కట్టుబడి ఉందన్నారు. నవంబర్ 14వ తేదీ నుండి ప్రభుత్వ దవాఖానలో ప్రసవం అయ్యే తల్లులకు వైఎస్సార్ కిట్ అందజేస్తామని స్పష్టం చేశారు. ఆ కిట్‌లో శిశువుకు అవసరమైన పౌడర్ , దుస్తులు, నూనె, దుప్పటి, దోమ తెర , సుబ్బులు , ఆయిల్స్, బాడీ లోషన్ ఉంటాయని ఆయన వివరించారు.పోషకాహార లోపంతో పుట్టే శిశువులకు ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణుల హెచ్చరికలను పేర్కొంటూ, ప్రతి గర్భిణి సమయానికి వైద్యపరీక్షలు చేయించుకోనేవిధంగా ఆశా కార్యకర్తలు శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. గర్భిణిలు అవసరమైన పోషకాహారం తప్పనిసరిగా తీసుకోనేవిధంగా సూచనలు సలహాలు ఇవ్వాలని ఎమ్మెల్యే గారు సూచించారు. ఆరోగ్య తెలంగాణ సాధనలో ఆశా కార్యకర్తల పాత్ర చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ గోనెల శ్రీనివాసులు, ఐఎన్టీయుసి రాములు యాదవ్, అంజద్ , అశ్వాక్ , చర్ల శ్రీనివాసులు, మోయిాజ్, వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనపర్తిలో నిరసన!

### - డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో ప్రజా పోరాటం గర్జన!
### -పీపీపీ విధానం వెంటనే రద్దు చేయాలంటూ డిమాండ్
### - తాసిల్దార్ కి వినతిపత్రంఅందజేసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి



అనపర్తి నవంబర్ 12 (నిజం చెపుతాం న్యూస్)అనపర్తి నియోజకవర్గంలో వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త,మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నేతృత్వంలో భారీ ప్రజా నిరసన ర్యాలీ ఘనంగా జరిగింది.ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరించాలనే ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా,పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.అనపర్తి పట్టణంలో నిర్వహించిన ర్యాలీకి ప్రజలు,కార్యకర్తలు వేలాదిగా హాజరై తమ వ్యతిరేకతను గళమెత్తి వ్యక్తపరిచారు,ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీలలో పీపీపీ విధానం లేదని,పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్న ఈ ప్రైవేటీకరణ చర్యలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని,నిర్మాణంలో ఉన్న అన్ని మెడికల్ కాలేజీలను పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు.అనపర్తి నియోజకవర్గంలో కోటి సంతకాల ఉద్యమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజల నుండి విస్తృతంగా సంతకాలు సేకరించామనితెలిపారు.ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# ఇల్లంటే నాలుగు గోడలు కాదు.. భవిష్యత్తుకు భద్రత, చిరునామా-మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్... జిల్లా బ్యూరో..నవంబర్ 12.నిజం చెపుతాం న్యూస్.. అందరికీ ఇళు పథకంలో భాగంగా రాష్ట్రంలోని సొంత ఇల్లు లేని నిరు పేదలకు ఇళ్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి పార్టీ హామీ అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు ప్రభుత్వం కేటాయించిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ పేర్కొన్నారు. బుధవారం రామచంద్రపురం నియోజవర్గం వెల్ల గ్రామంలో జరిగిన సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. తొలుత పూజలు నిర్వహించి లబ్దిదారులు పెద్దిరెడ్డి సూర్య కుమారి ఏడుకొండల దంపతులు, మర్రెడ్డి సునీత జానకి రామయ్య దంపతులకు నూతన వస్త్రాలు అందించి గృహప్రవేశం చేయించారు. తమ సొంతింటి కల సాకారం కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-బీఎల్సీ కింద రాష్ట్రంలో నిర్మించిన 2,28,034 ఇళ్లు, పీఎంఏవై రాష్ట్రంలోగ్రామీణ్ కింద 65,292 ఇళ్లు, పీఎంఏవై జన్మన్ పథకం కింద మరో 6,866 ఇళ్లలో లబ్దిదారులు గృహ ప్రవేశాలు జరిగాయన్నారు. మొత్తంగా 3,00,192 ఇళ్లకు ఒకేసారి ఈ గృహ ప్రవేశాలు జరిగాయని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 8,867 మంది పేదలకు గూడు కల్పించామన్నారు. అలాగే రామచంద్రపురం 12 వార్డు లో చిరిగినీడి దుర్గాప్రసాద్ అని లబ్ధిదారుడు పీఎం ఏవై



బి ఎల్ సి 2.0 పథకం కింద నిర్మించే గృహానికి మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. 2014 తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం వివిధ విభాగాల్లో 8 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసిందని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన 17 నెలల కాలంలోనే 3 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. గత పాలకులు పేదల సొంతింటి కలల్ని కూల్చేసింది. 4.73 లక్షల ఇళ్లు రద్దు చేసింది. 2.73 లక్షల మంది లబ్దిదారులకు చెల్లించాల్సిన మొత్తాన్ని బకాయి పెట్టింది. గత ప్రభుత్వం నిలిపేసిన ఇళ్ల నిర్మాణాలకు చెందిన బకాయి బిల్లులను దశల వారీగా కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దేవరకొండ అఖిల, ఏఎంసి చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, హౌసింగ్ పీడీ ఎమ్. వి. నరసింహారావు ,హౌసింగ్ ఈ ఈ బి.వెంకటరమణ, డిఈ రాంబాబు, ఎంపీడీవో పద్మజ్యోతి, టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనుబాబు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా గణపతిహెూమం

బిక్కవోలు,నవంబర్:12(నిజం చెపుతాం న్యూస్) తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో గణపతిహెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో మాలధారణ చేసిన స్వాములు అంతా కలిసి స్వామివారి సన్నిధిలో గణపతిహెూమము చేసుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ హెూమం నిర్వహిస్తున్నాము.ఉదయం 9 గంటలకు గణపతిహెూమం, సూర్యనమస్కరాలు, లక్షపత్రిపూజ,అయ్యప్పస్వామి వారికి 108 రకాల ద్రవ్యాలు మరియు పుష్పములుతో అభిషేకం అలాగే ఆడవారుతో సొంతోషిమాతకు కుంకుమ పూజ చేశారు.అలాగే గ్రామంలో కార్తీకమాసం సందర్భంగా నెలరోజులు అయ్యప్పస్వామి వారి గోత్రనామాలుతోపూజ చేయించు కున్న భక్తులు అందరికి భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో స్వాములు,అన్నదానదాతలు,ఆలయ దాతలు,గ్రామ పెద్దలు,ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# గ్రామపంచాయతీ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి -సి ఐ టి యి యూనియన్.

కాకినాడ, నవంబర్ 12 (నిజం ప్రతినిధి): గ్రామపంచాయతీ కార్మికులందరికీ పి ఎఫ్, ఈ ఎస్ ఐ లు తక్షణం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సి ఐ టి యి) ప్రతినిధి వర్గం అజయ్ కుమార్, టి రాజాల నాయకత్వంలో జిల్లా పంచాయతీ అధికారి (డి పి ఓ) రవికుమార్ తో వినతి పత్రంపై ఈరోజు చర్చలు జరిగాయి. పంచాయతీ యూనియన్ కార్యదర్శి సి హెచ్ అజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో, కాకినాడ రూరల్ మండలంలో ఉన్న ఎక్కువ గ్రామపంచాయతీల్లో కార్మికులకు సంక్షేమ పథకాలైన పి ఎఫ్, ఈ ఎస్ ఐ లు అమలుకావడం లేదని ఆయన తెలియజేశారు. పారిశుద్ధ్య విభాగంలో చాలీచాలని జీతాలు, నెలల తరబడి బకాయి వేతనాలతో కార్మికులు పనిచేస్తున్నారు. కనీసం పి ఎఫ్, ఈ ఎస్ ఐ లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయమని అధికారులను సంవత్సరాల తరబడి కోరుతున్నా అమలుకు నోచుకోవడం లేదని వారు గుర్తు చేశారు. జీవో నంబర్ 132 ప్రకారం దహన సంస్కారాల ఖర్చులకు బాధిత కుటుంబానికి ఇవ్వాల్సిన 15 వేల రూపాయలు ఇవ్వడం లేదని వారు తెలియజేశారు. ప్రభుత్వ సెలవులు, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లు 21 వేల రూపాయల జీతం పెంచి ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేసింది. జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్ సమస్యలను సానుకూలంగా విన్నారు. తమ పరిధిలో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చినట్లు అజయ్ కుమార్ తెలియజేసారు. న్యాయ సమ్మతమైన ఈసమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్ పోరాటానికి కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్షులు పెంకే వీరభద్రరావు, వాసంశెట్టి చంద్రరావు (సి ఐ టి యి) , పెంకె నాగేంద్ర, గొర్ల శ్రీను, సూరిబాబు, మోర్త అప్పారావు, రమేష్, కాదా నూకరాజు యూనియన్ నాయకులు చర్చల్లో పాల్గొన్నారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైయస్ఆర్సిపి పోరుబాట

పిఠాపురం (నిజం రిపోర్టర్)నవంబర్ 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసన ర్యాలీ వంగ గీత ఆధ్వర్యంలో చేశారు.పిఠాపురం పట్టణం వైఎస్ఆర్సిపి కార్యాలయం నుండి కోటగుమ్మ సెంటర్, మున్సిపల్ ఆఫీస్, చర్చి సెంటర్,స్టేట్ బ్యాంక్, ఉప్పాడ్ సెంటర్ మీదుగా పడా ఆఫీస్ సెంటర్ వరకు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగా గీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ప్రజా ఆరోగ్యాల పట్ల విద్య పట్ల చిత్తశుద్ధి లేదని అన్నారు సీఎం చంద్రబాబు అనాలోచిత నిర్ణయంతో వివాదాస్పదమైంది మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయాలనుకోవడం తమ స్వార్ధ ప్రయోజనాల కోసమే ప్రైవేటుపరం చేశారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే చంద్రబాబు వచ్చాక పేద ప్రజల సంక్షేమం కన్నా కార్పొరేట్ ప్రయోజనాలే ముఖ్యమని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని గత మా




ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ఆరోగ్యశ్రీ ద్వారా అనేకమందికి వైద్యం అందించిన మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని వివరించారు. అనంతరం ఈ భారీ ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్న వేలాది మంది ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర, జిల్లా, మండల, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాపు వనసమారాధనకు ఎమ్మెల్సీ తోటకు ఆహ్వానం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 12..నిజం చెపుతాం న్యూస్...ఈ నెల 16 వ తేదీన రామచంద్రపురం కాపు కళ్యాణ మండపంలో జరగబోయే కాపు వన సమారాధనకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వైసిపి ముఖ్యనేత, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు, ఆయన కుమారుడు యువ నాయకుడు పృథ్వీరాజ్ కు కాపు నాయకులు వెంకటాయపాలెంలో ఆహ్వాన



పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పట్టణ కాపు సంఘం అధ్యక్షుడు తొగరు బ్రహ్మాజీరావు మాట్లాడుతూ... ఆదివారం జరగబోయే కాపు వన సమారాధనలో నియోజవర్గవ్యాప్తంగా కాపు సామాజిక రాజకీయ నాయకులు, ప్రముఖులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ కాపు సామాజిక వర్గీయుల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, పట్టణ కౌన్సిలర్లు, కాపు నాయకులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ అర్బన్ గృహాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల మండలం గోపాపురం గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ అర్బన్ పథకం ద్వారా నిర్మించిన గృహాలను బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి.ఈ శ్రీనివాసరావు,బాపట్ల తాసిల్దార్ సలీమా,హౌసింగ్ అధికారులు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆశీర్వాదం,బీజేపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరామయ్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలుపాల్గొన్నారు.



# సిద్ధార్థలో రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతం

కాకినాడ, నవంబర్ 12 (నిజం ప్రతినిధి): సిద్ధార్థ హాస్పిటల్ నందు అత్యాధునాతన వైద్య సదుపాయలతో 100 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామని అధినేత,అర్థోపెడిక్ సర్జన్ డా.ముత్తా ఆదిత్య కృష్ణ తెలిపారు.హాస్పిటల్ సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన మిస్సో రోబోటిక్ సిస్టం ప్రత్యేకంగా పూర్తి మోకాలి మార్పిడి కోసం తయరుకాబడిన రోబోటిక్ సిస్టం అని తెలిపారు.రోబోటిక్ టెక్నాలజీ ఉభయ గోదావరి జిల్లాలలో ప్రప్రధమంగా ప్రారంభించామన్నారు. సిద్ధార్థ హాస్పిటల్ ఉభయ గోదావరి ప్రాంతం లో 100 రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించిన తొలి ఆసుపత్రి కావడం గర్వకారణమ న్నారు.ఈసంధర్భంలో సిద్ధార్థ హాస్పిటల్ లో రాబోయే రెండు నెలల పాటు స్పెషల్ ప్యాకేజి ప్రకటించారు. ఈ కాలంలో రిజిస్టర్ అయ్యే రోగులు 2 లక్షల రుపాయలకే రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకోవచ్చునని తెలిపారు. సాధారణంగా ఈ శస్త్ర చికిత్స ఖర్చు సుమారుగా 2.5 లక్షలు ఉంటుంది అని వివరించారు.హాస్పిటల్ వైద్య సేవలపై నమ్మకం ఉంచిన రొగులకు, సహచర వైద్యులకు ధన్యవాధములు తెలిపారు.




ఈ స్పెషల్ ప్యాకేజీ ద్వారా ప్రపంచంలో ఆధునిక రోబోటిక్ టెక్నాలజీ ఇప్పుడు కాకినాడ వంటి నగరాల్లో కూడా మరింత సులభంగా మరియు చవకగా అందుబాటులో వచ్చిందన్నారు.సిద్ధార్థ హాస్పిటల్, కాకినాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలను, ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రపంచస్థాయి రోబోటిక్ మోకాలి మార్పిడి సేవలు ఇప్పుడు మీ సమీపం లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కేబినెట్ సమావేశం వాయిదా.. జూబ్లీహిల్స్ ఫలితం తర్వాత భేటీ

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈరోజు జరగాల్సి ఉన్న ఈ భేటీని ఈ నెల 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ కేబినెట్ భేటీలో ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్ల ఖరారు వంటి అంశాలపై ప్రభుత్వం ఒక స్పష్టమైన నిర్ణయానికి రానుంది. ఈ సమావేశానికి మంత్రులతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరుకానున్నారు.వాస్తవానికి ఈ కేబినెట్ సమావేశం తొలుత నవంబర్ 7వ తేదీన జరగాల్సి ఉండగా, దానిని 12వ తేదీకి మార్చారు. ఇప్పుడు తాజాగా మరోసారి వాయిదా వేసి 15వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు.

# రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్న డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థిని..



కాకినాడ, నవంబర్ 12 (నిజం ప్రతినిధి): శ్రీకాకుళం జిల్లా పలాసలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఈవెంట్స్ లో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూల్ సర్పవరం బ్రాంచ్ కి చెందిన కే నిత్యసంతోషి రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకుందని విద్యాసంస్థల చైర్మన్ శ్రీ కె కె ఆర్ డైరెక్టర్ శ్రీ అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయస్థాయి పోటీ వచ్చే నెల మధ్య ప్రదేశ్ ఇండోర్లో జరగనున్నది. ఈ సందర్భంగా ఈ ఘనత సాధించిన సంతోషినకి అభినందనలు తెలుపుతూ , అండర్-14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఎస్ జి ఎఫ్ ) ఈవెంట్లలో అత్యున్నత ప్రదర్శనతో అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు మేము నిన్ను చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు .డాక్టర్ కేకేఆర్ గౌతమ్ కాకినాడ సర్పవరం బ్రాంచ్ సిబ్బంది ప్రిన్సిపాల్ దాదాజీ ,డీన్ కిషోర్, ఏవో గోపాల్, ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అక్రమంగా గంజాయి రవాణాతో పట్టుబడ్డ ముద్దాయిలు





కాకినాడ, నవంబర్ 12(నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ నిర్వహిస్తుండగా గంజాయితో పట్టుబడ్డ ముద్దాయిలు 213.28 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి రవాణా వాహనం,స్మార్ట్ ఫోన్ మొత్తం రూ. 16,71,400/- విలువగల సొత్తు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. జగ్గంపేట మండలం, రామవరం గ్రామం, రంగవల్లి నగర్ ఎదురుగా, వైజాగ్ నుండి రాజమండ్రి వైపు పోవు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ ను స్వాధీనం చేసుకుని మహమ్మద్ షాహిద్(36), ఖోకాని గ్రామం, కటౌలి మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్, రోహిత్ శర్మ(21), కటౌలి గ్రామం మరియు మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్.ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద మొత్తం 213.28 కిలోల గంజాయి (99 ప్యాకెట్లలో ప్యాక్ చేయబడినది), ధర రూ. రూ.10,66,400/-విలువైన గంజాయి, అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ (యూపీ12 బి టి5652)విలువ రూ. 6,00,000/- ఒక మరియు స్మార్ట్ ఫోన్ విలువ రూ. 5,000/ (మొత్తం విలువ రూ.16,71,400/ - ముద్దాయిల వద్ద స్వాధీనం చేసుకున్నామన్నారు.కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పర్యవేక్షణ లో పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు,సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి. రఘునాధ రావు మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.మరో కేసులో తాళ్ళూరు హనీ ధాబా వద్ద ఆగి ఉన్న బస్సులో గల బాగ్ నుండి సుమారు రూ.60,00,000/ - విలువైన 624 గ్రాముల బంగారంతో ఉన్న బాగ్ గండేపల్లి మండలం, తాళ్ళూరు హనీ ధాబా వద్ద బోజనానికి దిగిన సమయంలో చోరికి గురి అవ్వడం జరిగింది. విజయనగరంకు చెందిన ముగ్గరు పాత ముద్దాయిలు టి. నరసింహ,పి. తేజ, మహిందర్ లను అరెస్ట్ చేసి 624 గ్రాముల (5 జతలు బంగారు గాజులు, 44 జతల చేవిలిలు మొత్తం విలువ రూ. 60,00,000/) బంగారు ఆభరణాలను స్వాదినం చేసుకోవడం జరిగినదని తెలిపారు.కార్యక్రమంలో ఎస్పి డిఎస్పీ కెవివి సత్యనారాయణ పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై రఘునాథ రావు, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. నవంబర్ 12..నిజం చెపుతాం న్యూస్.. రామచంద్రపురంలో వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ ర్యాలీని బుధవారం రామచంద్రపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్ నేతృత్వంలో నిర్వహించారు.డా. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం నుండి ఆర్.డి.ఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్.డి.ఓ అఖిలకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ....17 మెడికల్ కాలేజీలను సాధించిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయానికి తూట్లు పొడవాలనే ప్రయత్నాన్ని ఖండిస్తూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వనుం సుబ్బారావు , రామచంద్రపురం పట్టణ చైర్పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ,ఎంపీపీలు



అంబటి భవాని, మాత భారతిమురళి, మండల కన్వీనర్లు పోలినాటి వరప్రసాద్, పెట్టా శ్రీనివాస్ పిల్లి కృష్ణమూర్తి, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, రాష్ట్ర మాజీ ఐ.డి.సి.డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్,జిల్లా అధికార ప్రతినిధి పెమ్మిరెడ్డి మురళి, కౌన్సిలర్లు , సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్ ఎంపీపీలు అనుబంధ విభాగ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

మచిలీపట్నం,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. మచిలీపట్నం బచ్చుపేటలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో బుధవారం కన్నుల పండువగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు జరిగాయి.సాంప్రదాయ బద్ధంగా దంపతులచే అర్చకులు సత్యన్నారాయణ స్వామి వ్రతాన్ని చేయించారు.వ్రతంలో పాల్గొన్న దంపతులకు పూజా సామాగ్రి తో పాటు,స్వామివారి చిత్రపటాన్ని అందచేసారు.ఈ సందర్భంగా అర్చకులు వ్రతం విశిష్టత గురించి భక్తులకు వివరించారు.ఈ వ్రతాన్ని ఆచరించిన దంపతులకు స్వామివారి అనుగ్రహం సంపూర్ణంగా లభిస్తుందని చెప్పారు.వ్రతాన్ని ఆచరించిన,తిలకించిన కూడా శుభాలు కలుగుతాయని అన్నారు.సామూహిక వ్రత పూజలో పెద్ద సంఖ్యలో దంపతులు పాల్గొన్నారు.వ్రతం ఆచరించిన అనంతరం భక్తులకు



కార్తీక మాసం పురస్కరించుకొని వన సమారాధన ఏర్పాటు చేసారు.దేవస్థానం కార్యనిర్వహణాధికారి గోవాడ వెంకట కృష్ణారావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**- ఎస్ఐ బండి మోహన్ బాబు**

హుజూర్ నవంబర్ 12నిజం చెపుతాం న్యూస్ బుధవారం మండల పరిధిలోని గోపాలపురంలోని కోదాడ జడ్చర్ల రహదారిపై బూరుగడ్డ వెళ్లే రహదారి క్రాసింగ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసినస్టాఫ్ బారికేడ్లను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. బోర్డులు ఏర్పాటు చేయడం వల్ల వాహనాలు వేగం తగ్గి వెళ్లడంతో పాదాచారులకు ఇబ్బందులు తోలుగుతాయన్నారు. అంతేకాకుండా వాహనదారులు అతివేగంతో ప్రయాణించకుండా వెళ్లడంతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా



హేలిమెంట్ ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ బాలరాంరెడ్డి, పలువురు కానిస్టేబుళ్ళు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ గార్డ్స్ ఆకలి బాధలు కనిపించడం లేదా..

**- కళ్ళకు నల్ల రిబ్బనలతో నిరసన...**
**- సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం%-%తాటిపాక మధు డిమాండ్..**

కాకినాడ, నవంబర్,12(నిజం ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ సెక్యూరిటీ గార్డ్స్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం అధ్యక్షులు కె.వి రామయ్య అధ్యక్షతన ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మాతా శిశు విభాగం వద్ద సెక్యూరిటీ గార్డుల సమస్యల పరిష్కరించాలని మూడవరోజు నిరసనలు జరిగింది. సెక్యూరిటీ గార్డ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, 138వ జివో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని, క్యాజువల్ లీవ్స్ అమలు చేయాలని నినాదాలు చేయడం జరిగింది. ఈ నిరసనలకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నాయకులు తాటిపాక మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది రెడ్ల సత్యనారాయణ, కామిరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా తాటిపాక మధు మాట్లాడుతూ కాకినాడ జి జి హెచ్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ మూడు రోజులుగా నిరసన చేస్తున్న ఆసుపత్రి సూపరిండెంట్ సూపరిండెంట్ గాని, కాంట్రాక్టర్ గాని, ఆస్పత్రి స్పెషల్ ఆఫీసర్ కానీ ఎందుకు స్పందించడం లేదని సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని మధు అన్నారు. ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకుంటారు, ఆసుపత్రి సూపరిండెంట్ తో ఒప్పందాలు కుదుర్చుకుంటారు కానీ సెక్యూరిటీ గార్డ్ కి పెంచడంలో ఎందుకు అలసత్వం అని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ నిర్లక్ష్యాన్ని విడనాడాలని శ్రేయస్సు కొరకు జీతాలు పెంచాలని అన్నారు. తోకల ప్రసాద్ మాట్లాడుతూ సెక్యూరిటీ గార్డు సమస్యల పరిష్కారం పై కాంట్రాక్టర్ తక్షణమే స్పందించాలని, జీవో ప్రకారంగా జీతాలు మంజూరు చేయాలని, క్యాజువల్ లీవ్స్, జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని, తదితర డిమాండ్స్ తక్షణమే పరిష్కరించాలని ,ఈరోజు మూడవరోజు నిరసనలు జరుగుతున్నాయని, ఈ నిరసన శనివారం వరకు కొనసాగుతాయని సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని అన్నారు. సెక్యూరిటీ గార్డ్ సమస్యలు ఆసుపత్రి సూపరిండెంట్, కాంట్రాక్టర్, స్పెషల్ ఆఫీసర్ కి కనబడడం లేదా అని సెక్యూరిటీ గార్డ్స్ కళ్ళకి నల్ల రిబ్బనులతో ధరించి నిరసనలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు. సెక్యూరిటీ గార్డులు చేస్తున్న నిరసనలకు ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.స్వామి బాబు, కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసన్న, కే మోహన్ రావు లు మద్దతు తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎన్. అనిల్ కుమార్,ఎం. రాజేంద్ర రావు, దేగల మధు, పితాని రమణ, శ్రీవల్లి, మీరాభి, అప్పారావు, వెంకటేష్, లోవ, కుమారి, కాటూరి రాజు, దుర్గామణి, అప్పన్న, శ్రీనివాస్, శ్రీదేవి, ప్రశాంతి, రమేష్, పద్మావతి, లక్ష్మీ ,పైడ్రాజు తదితరులు పాల్గొన్నారు.



# నడిరోడ్డు పైన ఇసుక లారీలు- వాహనదారులకు నరకయాతన





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు నవంబర్ 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పరిసర ప్రాంతాల్లో రవాణా కష్టాలు పెరుగుతున్నాయి. రాజుపేట%-%మల్లేపల్లి ప్రధాన రహదారి ప్రస్తుతం ఇసుక లారీలతో నిండిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల రెండు వైపులా వరుసగా నిలిపిన లారీలు కారణంగా బైక్ వెళ్లే మార్గం కూడా లేకపోయే స్థితి నెలకొంది.ఇసుక రవాణా కోసం వందల సంఖ్యలో లారీలు ఈ రోడ్డుపై నిలిపి ఉంచడం వల్ల సాధారణ ప్రజలకు నరకయాతన తప్పడం లేదు. అత్యవసర సేవల వాహనాలు కూడా రాకపోకలు జరపలేక ఇబ్బందులు పడుతున్నాయి.పోలీసులు ఇప్పటికే రహదారులపై లారీలు నిలిపివేయరాదని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని హెచ్చరికలు జారీ చేసినా, అవి ఎవరికీ పట్టనట్లే కనిపిస్తోంది. స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిష్కారం కానందున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు %-% వెంటనే చర్యలు తీసుకుని లారీలను రోడ్లపై నిలిపివేయకుండా, రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

# బిటిపిఎస్ ఉద్యోగుల ఔదార్యం





**- తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ...!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు నవంబర్ 12 (నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బి టి పి ఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని తిర్లాపురం పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య. బిచ్చన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచటిస్తూ "బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక చొరవతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందనీ అట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం అట్టి కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ "చదువును ఇష్టంగా చదువుకోవాలని , కష్టంగా అనిపించుకోకూడదన్నారు. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలనీ. మంచి చదువుతో తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనీ ఆయన ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవంబర్ 14 నుండి జరిగే రిలే నిరాహారదీక్షలు జయప్రదం చేయండి...

**- ఇండ్లు పంపిణీ అయ్యేవరకు పోరాటం ఆగదు.**
**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజయ్య.**



తొర్రూరు నవంబర్ 12(నిజం చెప్పుతాం)తొర్రూర్ లో నిర్మాణం పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచాలని ఈనెల 14వ తేదీ నుండి తొర్రూర్ పట్టణ కేంద్రంలో జరిగే సామూహిక రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుణగంటి రాజయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలోని గోపాలగిరి రోడ్డులోని డబల్ బెడ్ రూమ్ ల దగ్గర జరిగే నిరసన కార్యక్రమానికి రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాజయ్య మాట్లాడుతూ తొర్రూరు మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని గత 7 నెలలుగా పోరాటాలు చేస్తున్న కూడా, ప్రభుత్వం కానీ, అధికారులు గానీ స్పందించకుండా ఉండడం చాలా విడ్డూరంగా ఉ ందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి అయి 4 సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ కూడా ఇండ్లు పంపిణీ చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇండ్లు పంపిణీ చేయాలని దశలవారీగా అనేక రూపాల్లో పోరాటాలు చేసినప్పటికీ కూడా స్పందన కరువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కమిటీ సభ్యులు డోనుక దర్గయ్య, పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అమీర్, సీపీఎం పార్టీ సభ్యులు కొమ్మనబోయిన పుష్ప, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, అరుణ, వరలక్ష్మి, అమీనా, షామీనా, శ్రీరంగం రాధా రామకృష్ణ, భవాని, రేణుక, మంజుల, గడ్డల స్వరూప సాయిలు, నరేష్ ,కృష్ణ, ధర్మయ్య , మురళి, శోభ , భాగ్య, లక్ష్మి , మమతా, రమ, గౌసియా, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.